

ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక
ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపర్ పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

కర్నూలు, డోన్, ఆత్మకూరు, కల్లూరు	- 99854 09260
కర్నూలు, కోడుమూరు, నందికొట్కూరు	- 9985411379
ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు	- 9985171793
నంద్యాల, పాణ్యం, ఆళ్ళగడ్డ, బనగానపల్లె	- 9985411377

తల్లికి వందనం..
అమ్మ కళ్లలో ఆనందం



విద్య కోసం.. విద్యాభివృద్ధి కోసం.. కూటమి సర్కార్ అహర్నిశలు శ్రమిస్తోంది. విద్యకు తొలి ప్రాధాన్యత ఇస్తూ చిన్నారుల చదువు కోసం 'తల్లికి వందనం' పథకాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించింది. ప్రస్తుతానికి ప్రభుత్వం రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు మాత్రమే అర్హులైన విద్యార్థుల సంఖ్యను గుర్తించారు. 1వ తరగతి, ఇంటర్మీడియట్‌కు సంబంధించిన విద్యార్థులకు సైతం జూలై 5వ తేదీలో పంపిణీ చేయనున్నారు. ఈ పథకంలో చిన్నారులకు సంబంధించి తల్లుల ఖాతాకు శుక్రవారం నగదు జమ అయింది. వైసీపీ హయాంలో అమ్మఒడి పేరుతో ఒక్క విద్యార్థికి మాత్రమే జమచేస్తే.. కూటమి సర్కార్ మాత్రం కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికీ రూ.13వేల చొప్పున జమ చేసింది. దీంతో ఆ కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- పేదల ఇంట ఉత్తమ పథకం
- తల్లుల ఖాతాల్లో జమ
- ఎంతమంది పిల్లలున్నా అందరికీ వర్తింపు
- జిల్లాలో 2,34,248 మంది విద్యార్థులకు లబ్ధి
- ఈనెల 20వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ
- మిగిలిన వారికి జూలై 5న పంపిణీ
- జిల్లా వ్యాప్తంగా సంబరాల్లో కూటమి శ్రేణులు



వెల్దుర్తి మండలం బొమ్మిరెడ్డిపల్లిలో చంద్రబాబు ఫొటోకు చిన్నారులు, తల్లిదండ్రుల క్షీరాభిషేకం

నంద్యాల, జూన్13 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం కూటమి సర్కార్ తల్లికి వందనం పథకం అమలు చేసింది. ఈమేరకు రెండు రోజుల కిందట జీవోను విడుదల చేయడంతో పాటు తల్లుల ఖాతాలకు నగదు శుక్రవారం జమ కావడంతో తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి. ఒక్కొక్కరికి రూ. 13 వేలు చొప్పున ముగ్గురు లేదా.. నలుగురు పిల్లలకు నగదు జమ అయింది. ఎక్కువ మొత్తం జమ కావడంతో ఆ కుటుంబాల్లో సంతోషం రెట్టింపు అయింది. వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక్క విద్యార్థికి మాత్రమే జమ చేస్తే.. కూటమి సర్కార్ మాత్రం కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికి రూ. 13 వేలు చొప్పున జమ చేస్తోంది. పేదలకు అండగా తల్లికి వందనం పథకం ఉందనే ప్రచారం జిల్లాలో జోరందుకుంది.

రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు..

తల్లికి వందనం కింద జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్న వారిలో 2,34,438మంది విద్యార్థులకు అర్హులుగా ప్రభుత్వం గుర్తించింది. వీరికి సంబంధించి 1,44,823 తల్లుల సంఖ్యగా గుర్తించారు. దీంతో సదరు విద్యార్థుల నగదు మొత్తం తల్లులకు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఆయా వారి ఖాతాలకు జమైంది. ఈ లెక్కన జిల్లాలోని 2,34,248 మందికి రూ. 15 వేలు చొప్పున పరిశీలిస్తే రూ.351.37 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. ఇందులో తల్లుల ఖాతా లకు రూ. 304.52 కోట్లు జమ చేయగా.. మిగిలిన రూ. 46.85 కోట్లు ఆయా పాఠశాల, పారి శుధ్య నిర్వహణకు కేటాయించారు. ఇదిలా ఉండగా.. ఎవరికైనా ఏదైనా సమస్య ఉండి తమ అకౌంట్‌కు జమ కాకపోయినా.. ఇత రత్రా కారణాలతో జమ కాకపోయినా.. ఈ నెల 20వ తేదీ వరకు ఆయా సచివాలయా లు, బ్యాంకుల వద్ద సమస్యలను పరిష్కరించుకునే సదుపాయం ప్రభుత్వం కల్పించింది.



రూ.39వేలు జమ అయ్యాయి..
కనుమల పార్వతి కుటుంబ సభ్యులు

1వ తరగతి, ఇంటర్మీడియట్‌కు..

ప్రస్తుతానికి ప్రభుత్వం రెండో తరగతి నుంచి పదో తరగతి వరకు మాత్రమే అర్హులైన విద్యార్థుల సంఖ్యను గుర్తించారు. 2025-26 విద్యాసంవత్సరం కింద 1వ తరగతి, ఇంటర్మీడియట్‌కు సంబంధించిన విద్యార్థులకు సైతం జూలై 5వ తేదీలో పంపిణీ చేయనున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు.. వీరి జాబితా కూడా లక్షల్లో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం మరోమారు రూ. కోట్లలో నిధులు కేటాయించాల్సి ఉంది.



థ్యాంక్యూ సీఎం సార్.. కొత్తమాసి మేరీ కుటుంబ సభ్యులు

సంబరాల్లో కూటమి

ఎన్నికల సమయం లో ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సైతం తల్లికి వందనం తూచా తప్పకుండా అమలు చేయడంతో బాధిత తల్లిదం డ్రులతో పాటు కూటమి శ్రేణుల్లో సంబరాలు మొదలయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఎక్కడి క్కడ కూటమి



పేదలకు అండగా

మాది రుద్రవరం మండల కేంద్రం. నా భర్త పనులకు వెళ్తాడు. మాకు ముగ్గురు పిల్లలు. వీరిని కష్టపడి స్కూల్‌కు పంపుతున్నాం. పేదలకు అండగా కూటమి ప్రభుత్వం నిలబడి ఒక్కొక్కరికి రూ.13వేలు చొప్పున తల్లికి వందనం కింద నా ఖాతాకు రూ.39వేలు జమ చేసింది. మాకు ఎంతో ఆనందంగా ఉంది. **- కనుమల పార్వతి, రుద్రవరం**



కష్టాలు తీరినట్లే..

మాది చాగలమర్రి మండలం. నేను, నా భర్త వ్యవసాయ కూలీ పనులు చేస్తూ మా ముగ్గురు పిల్లలను చదివించుకుం టున్నాం. ఆర్థికంగా చాలా ఇబ్బందులు న్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మా ఖాతకు రూ. 39వేలు జమ చేశారు. దీంతో మా కష్టాలు తీరినట్లే. **- కొత్తమాసి మేరీ, నంద్యాల**



అర్హులైన ప్రతి విద్యార్థికీ అందేలా..

తల్లికి వందనం పథకం అర్హులైన ప్రతివిద్యార్థికి అందేలా చర్యలు తీసుకుంటాం. ఎవరికైనా జమ కాకపోయినా.. అర్హులు జాబితాలో లేకపోయినా.. సచివాలయాల వద్ద పరిశీలించుకోవచ్చు. తల్లుల ఖాతాలకు ఆధార్, ఎన్‌పీసీఐ లింక్ సమస్య ఉంటే పరిశీలించేసుకోవాలి. **- రాజకుమారి గనియా, కలెక్టర్, నంద్యాల**

పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్‌గా అశ్వర్థనారాయణ నాయక్

నంద్యాల నూనెపల్లె, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి జిల్లా సివిల్ సప్లయీస్ మేనేజర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎస్.అశ్వర్థనారాయణ నాయక్ నంద్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సాధారణ బదిలీల్లో భాగంగా ఏపీ రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో సంబంధిత జిల్లా అధికారులను బదిలీచేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. నంద్యాల జిల్లా సివిల్ సప్లయీస్ జిల్లా మేనేజర్ రాజునాయక్ సత్యసాయి జిల్లా సివిల్ సప్లయీస్ మేనేజర్‌గా బదిలీ అయ్యారు.

డ్వామా పీడీగా సూర్యనారాయణ



నంద్యాల టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లా డ్వామా పీడీగా సూర్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో ఆత్మకూరులో డీఎల్‌డీవోగా పనిచేశారు. ఈసందర్భంగా సూర్య నారాయణ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధికి తన వంతు కృషిచేస్తామన్నారు. గ్రామాల్లో ఎటువంటి సమస్యలు ఉన్న నేరు ప్రజలు తమ వద్దకు రావచ్చునని చెప్పారు. ఎక్కడ అవినీతి జరిగినా కూడా తమ దృష్టికి తెస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డ్వామా ఉద్యోగులు ఆయన స్వాగతం పలికి, శుభాకాంక్షలు తెలిపారు.

ఐదు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు

- రేపటి నుంచి విత్తనాలు వేసుకోవచ్చు అంటున్న శాస్త్రవేత్తలు



నంద్యాల ఎడ్యుకేషన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కర్నూలు, నంద్యాల జిల్లాల్లో రాబోయే ఐదురోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశముందని భారత వాతావరణ సంస్థ వెల్లడించింది. ఈసంస్థ సైక్లోన్ వార్నింగ్ సెంటర్ జారీ చేసిన సమాచారం మేరకు కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 10నుంచి 25ఎంఎం వరకు వర్షాలు పడే అవకాశముంది. నైరుతి దిశగా గాలులు గంటలకు 20 నుంచి 30కిలోమీటర్ల మేర వీస్తాయి. ఉదయం పూట గాలిలో తేమ 74 నుంచి 75శాతం, మధ్యాహ్నం 48 నుంచి 60శాతం నమోదయ్యే అవకాశముంది.

రైతులకు సూచనలు

ఆముదం, పత్తి, మొక్కజొన్న, కంది మొదలైన పంటలను జూన్ 15 తర్వాత విత్తుకోవాలని వ్యవసాయ అధికారులు రైతులకు సూచించారు. ఎకరాకు రెండు కిలోల ట్రైకోడెర్మావిరిడీ జీవ శిలీంధ్రాన్ని, 200 కిలోల పశువుల ఎరువు, 20 కిలోల వేపపిండితో కలిపి 15 రోజుల పాటు నీడలో మగ్గనిచ్చి తర్వాత పొలంలో చల్లుకోవాలని సూచించారు. రైతులు చివరి దుక్కిలో తప్పనిసరిగా పశువుల ఎరువును ఎకరాకు నాలుగు టన్నుల చొప్పున వేసుకోవాలని తెలియజేశారు.

శ్రీ మహానందీశ్వరస్వామి దేవస్థానము, మహానంది, నంద్యాల జిల్లా.
ఇ-టెండరు, సీల్డు టెండరు, బహిరంగ వేలం ప్రకటన, షార్ట్ టెండర్ ఐడి ఆర్.సి.నెం.ఏ1/751/2025, తేది : 13-06-2025
శ్రీ మహానందీశ్వర స్వామి వారి దేవస్థానము, మహానంది, నంద్యాల జిల్లా హక్కు భుక్తములోని క్రింద తెలిపిన ఐటములకు తేది : 24.06.2025న ఇ-టెండర్లు నిర్వహించబడును. ఆసక్తి, అర్హత గలవారు షరతులకు లోబడి టెండర్లు నందు పాల్గొనవచ్చును.

ప.నెం. ఐటము వివరము		ధరావత్తు
	1. Supply & Installation of Hardware material for 90 days C.C. Cameras backup	రూ. 50,000.00
	2. Supply & Installation of Hikvision people counting camera in Anna Prasadam Building.	
	3. Supply & Installation of 4 MP Voice recording cameras	

- సీల్డు టెండర్లు కావలసిన వారు తేదీ : 23.06.2025 ఉ. గం.10.00ల నుండి సా. గం.5.00లోపు షెడ్యూలు ఖరీదు రూ.1000/- చెల్లించి పొందవచ్చును.
- పూర్తిగా నింపిన సీల్డు టెండర్ షెడ్యూళ్ళను తేది : 24.06.2025న దేవస్థాన కార్యాలయము నందు ఉంచు టెండరు బాక్సు నందు సీల్డ్ కవరు నమూనాలో దాఖలు చేయవలెను.
- ఈ-ప్రొక్యూర్‌మెంట్ (ఆన్‌లైన్) టెండర్ నందు పాల్గొనదలచిన వారు www.tender.apeprocurment.gov.in సంప్రదించవచ్చును.
- ఇతర వివరములకు దేవస్థానము కార్యాలయ ఫోను నెం: 08514-234726 ద్వారా సంప్రదించవచ్చును.

సం/-
ఎన్. శ్రీనివాసరెడ్డి
కార్యనిర్వహణాధికారి

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్
CUB TRUST AND EXCELLENCE SINCE 1904
క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001.
ఇ-మెయిల్ ఐడి: crmd@cityunionbank.in, ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ - టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు : నం. 1) మెస్సర్స్ గ్రీన్ ల్యాండ్ హోటల్, S.Nos. 347/1B, 347/2A, బత్తలూరు, ఆళ్లగడ్డ రోడ్, కర్నూలు-518512, నం.2) శ్రీమతి నెసా పద్మావతి, భర్త శ్రీ ఎస్. ప్రసాద్, డి.నం. 27-328-A-3, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు-518501, నం.3) శ్రీ ఎస్. ప్రసాద్, తండ్రి శ్రీ ఎస్. వెంకట స్వామి, డి.నం. 27-328-A-3, బొమ్మలసత్రం, నంద్యాల, కర్నూలు-518501, నం.4) M/s. శ్రీ వెంకటేశ్వర లాడ్జి, సర్వే నం.లు. 347/1B2, 347/2A, బత్తలూరు విలేజ్, ఆళ్ళగడ్డ మండలం, కర్నూలు-518512ల నుండి 06.05.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏవేని ఇతర బకాయితో కలిపి 05.05.2025 నాటికీ రూ.2,83,44,716/- (రూపాయలు రెండు కోట్ల ఎనభై మూడు లక్షల నలభై నాలుగు వేల ఏడు వందల పదహారు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖాపెట్టిన స్థిరాస్తి
(శ్రీమతి ఎస్. పద్మావతి, భర్త ఎస్. ప్రసాద్ యజమానిగా గల ఆస్తి)

కర్నూలు జిల్లా మరియు సిరివెళ్ళ రిజిస్ట్రేషన్ జిల్లా, ఆళ్ళగడ్డ తాలూకా, సబ్ రిజిస్ట్రేషన్, సిరివెళ్ళ మండలం, బత్తలూరు గ్రామ పంచాయతీ, సర్వే నంబర్లు 347/1B2 & 347/2A వద్దగల నిర్మాణంలో ఉన్న RCC వాణిజ్య భవన ఆస్తి కలిగిన భూమి యావత్తు. **ఆస్తి విస్తీర్ణం:** 1) సర్వే నం. 347/1B2లో ఎ.0-20 సెంట్లు లేదా 0.008 హెక్టార్లు. 2) సర్వే నం. 347/2ఎలో ఎ. 0-30 సెంట్లు లేదా 0.120 హెక్టార్లు. **సరిహద్దులు: తూర్పు:** ఓక్ వెంకట సంజీవరాయుడు భూమి, **పశ్చిమం:** NH రోడ్, **ఉత్తరం:** దక్కా ఓబులేసు భూమి, **దక్షిణం:** ఆమె భర్త నెసా ప్రసాద్ నుండి అదే రోజున దరఖాస్తుదారుచే కొనుగోలు చేయబడిన భూమి.

రిజర్వు ధర: రూ. 28,00,000/-
(రూపాయలు ఇరవై ఎనిమిది లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
07-07-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ: D.No. 2/428-143, రేమండ్ షోరూమ్ దగ్గర, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ - 518 501. టెలిఫోన్ నం. 08514-220770, సెల్ నం. 9391311797

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, నంద్యాల శాఖ, D.No. 2/428-143, రేమండ్ షోరూమ్ దగ్గర, బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ - 518 501 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం. 08514-220770, సెల్ నం. 9391311797లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని వీచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికెట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 12.06.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com

వైద్య ఆరోగ్య శాఖలో బదిలీలలు

- 14 ఏళ్ల సీనియార్టీని కాదని ఆరేళ్ల సర్వీస్ ఉన్నవారికి బదిలీ
- జాబితా తయారీలో సిబ్బంది చేతివాటం
- జోన్-4లో బదిలీల అర్హతపై అభ్యంతరాలు



నంద్యాల హాస్పిటల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా స్థాయి ప్రభుత్వ ఆస్పత్రిలో ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న స్టాఫ్‌నర్స్‌లను కాదని తక్కువ కాలం సర్వీస్ ఉన్న స్టాఫ్‌నర్స్‌ల పేర్లను బదిలీ అర్హత జాబితాలో చేర్చడం చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల బదిలీ ప్రక్రియ కొనసాగిస్తున్న నేపథ్యంలో ఆఫీసు సిబ్బంది చేతివాట ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్య ఆరోగ్య శాఖ జోన్-4లో ఉమ్మడి కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలు ఉన్నాయి. నంద్యాల జీజీహెచ్ అప్‌గ్రేడ్ కాకముందు నుంచి ఒకేచోట పనిచేస్తున్న స్టాఫ్‌నర్స్‌లకు బదిలీ వర్తింపజేయకపోవడంపట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సిబ్బంది బదిలీ కాకుండా ఆఫీస్ సిబ్బందితో కుమ్మక్కై తమ పేర్లను జాబితాలో లేకుండా చేయించుకున్నట్లు సమాచారం. పరిశీలించాల్సిన జీజీహెచ్ అధికారులు సైతం వత్తాసు పలకడం గమనార్హం. నంద్యాల జీజీహెచ్‌లో అప్‌గ్రేడ్ కాకముందు నుంచి 2011లో 8మంది, 2019లో ముగ్గురు, 2016లో ఇద్దరు వెరసి 13మంది స్టాఫ్‌నర్స్‌లు పనిచేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రెండేళ్లు దాటితే రిక్వెస్ట్ బదిలీ, అయిదేళ్లు దాటితే తప్పనిసరి బదిలీ కావాల్సి ఉంది. అయితే జీజీహెచ్‌లో పనిచేస్తున్న ఈ 13మంది స్టాఫ్‌నర్స్‌ల పేర్లు లాంగ్‌స్టాండింగ్ జాబితాలో పొందుపరుస్తూ కడప ఆర్డీకి ప్రతిపాదనలు పంపారు. కడప ఆర్డీ నుంచి లాంగ్‌స్టాండింగ్ జాబితాలో ఈ 13మంది స్టాఫ్‌నర్స్‌ల పేర్లు ఉన్నాయి. కాగా బదిలీ అర్హత జాబితాలో కేవలం ముగ్గురి పేర్లు మాత్రమే ఉండటం పలు అనుమానాలకు దారితీస్తోంది. అర్హుల జాబితాలో అందరి పేర్లు తొలగించాలే కానీ పది మంది పేర్లు లేకపోవడంలోని మతలబు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. బదిలీల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయనేందుకు ఈ జాబితానే నిదర్శనంగా చెప్పుకోవచ్చు. ఈ తతంగమంతా నంద్యాల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జరిగిందా? లేక కడప ఆర్డీ కార్యాలయంలో చోటుచేసుకుందా? అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఇంతకూ జీజీహెచ్ అప్‌గ్రేడ్ అయినప్పటి నుంచి ఈ పది మంది స్టాఫ్‌నర్స్‌ల సర్వీస్ కాలం లెక్కించారా? లేదా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ జీజీహెచ్ అప్‌గ్రేడ్ నుంచే సర్వీస్ లెక్కిస్తే లాంగ్ స్టాండింగ్ జాబితాలో ఆ పదిమంది స్టాఫ్‌నర్స్‌ల పేర్లు ఎందుకు చేర్చారో అధికారులకే తెలియాలి. ఈ జాబితాలోని మతలబు తేల్చాలని ఉన్నతాధికారులకు వారు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిసింది. కాగా ముగ్గురు స్టాఫ్‌నర్స్‌లు బదిలీల అర్హత జాబితాపై గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయించినట్లు సమాచారం.

అభివృద్ధిపై అధ్యయనం

- పాండురంగాపురంలో బిహార్ సర్పంచ్‌ల బృందం



బీహార్ సర్పంచ్‌లతో అధికారులు

డీఎస్సీ పరీక్షకు 85 మంది గైర్హాజరు

నంద్యాల ఎడ్యుకేషన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం రెండు సెషన్స్‌లో నిర్వహించిన ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలకు 85 మంది గైర్హాజరయ్యారు. మొదటి సెషన్‌లో స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్(లాంగ్వేజి) ఇంగ్లీష్ పరీక్షకు మొత్తం 870 మంది అభ్యర్థులకుగాను 59 మంది గైర్హాజరయ్యారు. రెండో సెషన్‌లో ఎస్జీటీ పరీక్ష నిర్వహించగా 871 మంది కిగాను 26 మంది గైర్హాజర య్యారు. అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని డీఈవో జనార్ధన్‌రెడ్డి తెలిపారు.

నాణ్యత లేకుండా పనులు చేస్తారా?



మట్టితో పూడ్చిన గుంత



ఎక్స్‌కవేటర్‌తో చేస్తున్న పనులు

- తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశం
- పునరావృతం అయితే చర్యలు
- పంచాయతీ అధికారులపై కలెక్టర్ రాజకుమారి ఆగ్రహం

నంద్యాల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డు నిర్మాణం నాణ్యత లేకుండా చేస్తారా అంటూ పంచాయతీరాజ్ అధికారులపై కలెక్టర్ రాజకుమారి గనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన 'తారుమారు' కథనంపై ఆమె స్పందించారు. అధికారులకు దిశానిర్దేశం చేశారు. వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేసి ఆ తర్వాత కాంట్రాక్టర్‌తో నాణ్యత ఉండేలా రోడ్డు పని పూర్తిచేయాలని ఆదేశించారు. రోడ్డు కోతకు గురికాకుండా కల్వర్ట్‌ల భద్రత కుడా పెంచాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృత మైతే శాఖాపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరికలు జారీ చేశారు.

హుటాహుటిన పనులు

కలెక్టర్ రాజకుమారి ఆదేశాలతో దెబ్బతిన్న డోన్ నియోజకవర్గ పరిధిలోని చిన్నపూదిళ్ల-గుండాల రహదారి తాత్కాలిక మరమ్మతులు ఉదయాన్నే చేశారు. జేఈ ప్రభాకర్‌రెడ్డి తదిదర సిబ్బంది దగ్గరుండి పనులు చేయించారు. రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారు. ఎక్కడైతే దెబ్బతినిందో.. అక్కడక్కడ మట్టిని వేసి గుంతలు పూడ్చారు. అనంతరం రోడ్డు రోలర్‌తో చదును చేశారు. ఇదిలా ఉండగా వర్షం రావడంతో పాటు దెబ్బతిన్న రోడ్డు ప్రాంతం వద్ద ఏటువాలుగా ఉండటం తో వర్షపు నీరు మొత్తం రోడ్డును కోసేసిందని అధికారుల వాదన. ఏది ఏమైనా 'తారుమారు' కథనంతో ఆశాఖ వర్గాల్లో ఒక్కసారిగా అలజడి రేపినట్లైంది.

హామీ నెరవేరిన వేళ...

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తోంది. అందులో కీలకమైన 'తల్లికి వందనం' పథకంలో భాగంగా తల్లుల ఖాతాల్లో శుక్రవారం నగదు బదిలీ చేసింది. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంబంధించిన రూ.13 వేలు నగదు తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ క్రమంలో లబ్ధిదారులు ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.



సంతోషంగా ఉంది



ఒకే కుటుంబంలో నలుగురికి..

పాములపాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నలుగురు పిల్లలకు కలిపి తల్లికి వందనం పథకం కింద రూ.52 వేల జమ చేయడంతో సంతోషంగా ఉందని మద్దూరు గ్రామానికి చెందిన వడ్డె వెంకటలక్ష్మి, బాలకృష్ణ దంపతులు అన్నారు. సీఎం చంద్రబాబుకు, టీడీపీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు తిమ్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ అభివృద్ధి వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తున్న ఘనత ఒక్క కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం



సీఎం ఫొటోకు క్షీరాభిషేకం

కోసిగి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కోసిగిలోని 3వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన కల్లుబావి పద్మ, రవి దంపతులకు ముగ్గురు కూతుళ్లు. ప్రభుత్వం తల్లికి వందనం కింద ముగ్గురుకి కలిపి రూ.39వేలు తమ బ్యాంకు ఖాతాకు జమ కావడంతో వారి ఆనందానికి హద్దులు లేవు. వారు మాట్లాడుతూ కూలీ పని చేస్తూ మా పిల్లలను చదివించుకుంటున్నామని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం కింద తమ పిల్లలు ముగ్గురికి కలిపి రూ.39వేలు మా ఖాతాలో జమ చేయడం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తమ విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు క్షీరాషేకం చేశారు. కూటమి ప్రభుత్వానికి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లకు రుణపడి ఉంటామన్నారు.

సుంకమ్మ కుటుంబంలో ఆనందం



తల్లిదండ్రులతో విద్యార్థినులు

ఎమ్మిగనూరు టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 7వ వార్డు ఎరుకల కాలనీకి చెందిన సుంకమ్మకు తల్లికి వందనం పథకం కింద తన ముగ్గురు పిల్లలకు కలిపి రూ.39వేలు తల్లి సుంకమ్మ బ్యాంకు ఖాతాలో జమ అయిందని తల్లి సుంకమ్మ ఆనందం వ్యక్తం చేశారు. సుంకమ్మ, మారెన్న దంపతులు పొరకల వ్యాపారం చేసుకుంటూ పిల్లలను చదివిస్తున్నారు. వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అమ్మఒడి అని ఒకరికే ఇచ్చారని, అయితే సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు తన ముగ్గురు పిల్లలకు తల్లికి వందనం పథకం కింద రూ.13 వేలు చొప్పు జమ చేశారని చెప్పారు. ఈ డబ్బుతో పిల్లల చదువుకు ఇబ్బంది ఉండదని, తమ పిల్లలను బాగా చదించుకుంటామని అన్నారు.

తల్లికి వందనం ఎంతో ఆనందాన్ని ఇచ్చింది



నగదు జమ అయిందని చూపిస్తున్న తండ్రి

ఎమ్మిగనూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు తల్లికి వందనం జమ చేయడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని ఎమ్మిగనూరు మండలం కె. తిమ్మాపురం గ్రామానికి చెందిన కురువ నరసప్ప అన్నారు. తనకు ముగ్గురు పిల్లలు ఉన్నారని పిల్లలను చదివించుకునేందుకు ఎంతో ఇబ్బంది పడేవాడినన్నారు. అయితే తమ ముగ్గురు పిల్లలకు రూ.39 వేలు జమ చేయడంతో తమ పిల్లల బడి ఖర్చులు పూర్తిగా తగ్గిపోయాయన్నారు.

ఇదీ! మాట నిలబెట్టుకోవడం



రూ.39వేలు ఇచ్చారు..

కోడుమూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లద్దగిరి గ్రామానికి చెందిన పట్టి నాగేష్, రేణుక దంపతులకు ముగ్గురు కూతుళ్లు, ఒక కుమారుడు సంతానం. ఆ దంపతులు తమకున్న కొద్దిపాటి పొలంలో పనులు చేసుకుంటూ, మిగతా సమయంలో కూలీ పనులకు వెళతారు. అయితే చదువు విలువ గుర్తించి ముగ్గురు కూతుళ్లను పాఠశాలకు పంపుతున్నారు. బాబు అంగన్వాడీలో ఉన్నాడు. కూతుళ్లు సంధ్య, శాంతి, స్వప్న వరుసగా 8, 5, 4వ తరగతి చదువుతున్నారు. శుక్రవారం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకంలో భాగంగా రేణుక బ్యాంకు ఖాతాకు రూ. 39 వేలు జమ చేసింది. మొబైల్ ఫోన్‌కు వచ్చిన మెసేజ్ చూసి ఆ దంపతులు ఉబ్బితబ్బిబ్బు అయ్యారు. మాట నిలబెట్టుకోవడం అంటే ఇదీ అని ఆ దంపతులు సంతోషం వ్యక్తం చేశారు. సీఎంకు ఏమిచ్చి రుణం తీర్చుకోగలమని కొనియాడారు.

సాగునీటి శాఖలో 98 మంది బదిలీ

నంద్యాల మున్సిపాలిటీ జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవల ముగిసిన బదిలీల్లో ఎస్సార్బీసీ రెండు సర్కిళ్లతో పాటు తెలుగు గంగ సర్కిల్ పరిధిలో 98 మందిని బదిలీ చేసినట్లు సంబంధిత అధికారులు శుక్రవారం ఆంధ్రజ్యోతికి తెలిపారు. బదిలీ అయిన పలువురు ఉద్యోగులు బదిలీ స్థానాల్లో చేరినట్లు చెప్పారు. ఎస్సార్బీసీ సర్కిల్ పరిధిలో సీనియర్ అసిస్టెంట్లు 21 మంది, జూనియర్ అసిస్టెంట్లు ఐదుగురు 5, రికార్డు అసిసెంట్లు ఇద్దరు, ఆఫీస్ సబార్డినేట్లు ముగ్గురు, ఏటీఓలు ఇద్దరు, ఒక జెటిఓ బదిలీ కాగా సర్కిల్ 1 పరిధిలో సీనియర్ అసిస్టెంట్లు ఐదుగురు, జూనియర్ అసిస్టెంట్లు ఇరుగురు, రికార్డు అసిస్టెంట్లు ఇద్దరు, టీఓ, ప్రింటింగ్ టెక్నీషన్ ఒకరొకరిని బదిలీ చేసినట్లు ఎస్సార్బీసీ సర్కిల్ సూపరింటెన్‌డెంట్లు జె. మోహన్, లక్ష్మణ్ రావు, తెలుగు గంగ ఎన్‌టీపీఏ నరసింహారెడ్డి తెలిపారు.

'సమాన పనికి సమాన వేతనం' అమలు చేయాలి



కలెక్టర్‌కు వినతి పత్రం అంజజేస్తున్న కార్మికులు, సీఐటీయూ నాయకులు

నంద్యాల టౌన్, జూన్13 (ఆంధ్రజ్యోతి): గతంలో టీడీపీ హయాంలో ఇచ్చిన హామీ మేరకు 'సమాన పనికి సమాన వేతనం' ఒప్పందాన్ని అమలు చేయాలని మున్సిపల్ వాటర్‌వర్క్స్, స్ట్రీట్‌లైటింగ్ కాంట్రాక్ట్ వర్కర్స్ సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ జీవో నెం.11 ప్రకారం జీతాలు చెల్లించాలన్నారు. ఇంజినీరింగ్, పారిశుధ్య కార్మికులకు టెక్నికల్, నాన్ టెక్నికల్ వారికి జీవో నెం 1615, 2013 ప్రకారం జీతాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 20వ తేదీ తర్వాత తమ సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు దుర్గన్న పాల్గొన్నారు.

మహానుభావులకు పెద్దపీట



టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన విద్యార్థిమిత్ర కిట్లతో విద్యార్థినులు

- దొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకం
- సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్ర పేరుతో స్టూడెంట్ కిట్
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యావేత్తలు, మేధావులు, ప్రజాసంఘాలు



జగనన్న విద్యాకానుక



సర్వేపల్లి రాధాక్రిష్ణ కిట్

కొలిమిగుండ్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ హయాంలో వివిధ పథకాలపై ఏర్పాటు చేసిన బొమ్మలకు కూటమి ప్రభుత్వం ఎట్టకేలకు ముగింపు పలికింది. మహానుభావుల పేర్లకు పెద్దపీట వేసింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పథకం పేరు నుంచి లోగో వరకు అత్యంత పారదర్శకంగా అందరికీ ఆమోదయోగ్యంగా రూపొందించడాన్ని విద్యావేత్తలు, మేధావులు అభినందిస్తున్నారు. ఇప్పటికే మధ్యాహ్న బోజన పథకానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనమేరకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పేరుతో నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారు. విద్యార్థులకు అందించే విద్యామిత్ర కిట్‌కు మహాపండితుడు, గొప్ప విద్యావేత్త, భారత రెండవ రాష్ట్రపతి, ఉపాధ్యాయుల ఆరాధ్య దైవం సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యామిత్రగా నామకరణం చేశారు. విద్యార్థులకు అందిస్తున్న స్కూల్ బ్యాగులు, పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, డిక్షనరీలు, సమ దుస్తులు, బూట్లు, బెల్టులు, ఇలా అన్నింటిపైనా సర్వేపల్లి రాధాకష్ణన్ విద్యామిత్ర పేరు, ప్రభుత్వ లోగో తప్ప మరే ఇతర బొమ్మలు లేకుండా చేశారు. జూన్-12న పాఠశాలలు ప్రారంభమైన రోజే విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు, యునిఫాం పంపిణీ చేసి, విద్యార్థులు అసౌకర్యానికి గురి కాకుండా చర్యలు చేపట్టారు.

నంద్యాల జిల్లాలో 1171 ప్రాథమిక పాఠశాలలు, 298 ప్రాథమికోన్నత పాఠశాలలు, 490 ఉన్నత పాఠశాలలు ఉండగా, ఇందులో 3,14,110 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 90శాతం విద్యార్థులకు ఇప్పటికే పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అవుకు వాసికి రాయల్ ఫెలో అవార్డు

- ఆది మానవుల ఉనికిపై పరిశోధనలు
- ఐఓఏఎస్‌డీ నుంచి అవార్డు అందుకున్న అనిల్‌కుమార్



ఎర్రమల కొండల్లో కనుగొన్న రాతి చిత్రాలు



అవార్డుతో అనిల్‌కుమార్

అవుకు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నంద్యాల జిల్లా అవుకు గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త ఆవుల అనిల్‌కుమార్ యువతకు స్ఫూర్తిదాయకం. ఆది మానవుల ఉనికిపై పరిశోధనలు జరిపి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ అకడమిక్ అండ్ సైంటిఫిక్ డెవలప్‌మెంట్ (ఐఓఏఎస్‌డీ) నుంచి అరుదైన రాయల్‌ఫెలో అవార్డును ఈనెల 10వ తేదీన అందుకొని అవుకు గ్రామానికి గౌరవాన్ని తెచ్చిపెట్టారు. అవుకు పట్టణానికి చెందిన ఆవుల మద్దిలేటి, విజయకుమారి దంపతుల రెండో కుమారుడు అనిల్‌కుమార్. ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో బీటెక్‌లో సీఎస్‌సీ పూర్తి చేశారు. పురావస్తు శాస్త్రం ఒక పాఠ్యాంశంగా ఎంచుకొని అవుకు మండలం ఎర్రమల కొండల్లో ఆదిమానవుల ఉనికిపై విస్తృత పరిశోధనలు చేశారు. గుజరాత్‌లోని అహ్మదాబాద్ పరిశోధనా సంస్థచే 2023 జూలై 31వ తేదీన ఇంటర్నేషనల్ జనరల్ ఆఫ్ రీసెర్చ్ అండ్ అనలటికల్ రివ్యూస్ అవార్డును అందుకున్నారు. ఎర్రమల కొండల్లో 4వేల సంవత్సరాల క్రితమే ఆదిమానవులు ఉన్నట్లు కనుగొన్నాడు. 2300 రాతి చిత్ర ఆనవాళ్లు, 92 గుహల్లో ఆది మానవులు నివసించిన ఆధారాలు సేకరించారు. ఆది మానవులతో పాటు ఆనాటి జంతువులు, వేట సామగ్రి, రాళ్లపై అరుదైన లిపి భాషను గుర్తించారు. పరిశోధనలు జరిపి పురావస్తుశాఖకు పంపారు. తాను చేసిన పరిశోధనలకు శాస్త్రవేత్తగా గుర్తింపు రావటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు

విమాన ప్రమాదంపై ఊహా చిత్రం



గుజరాత్‌లో జరిగిన విమాన ప్రమాదంపై నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు కోటేష్ ఊహాచిత్రాన్ని వాటర్ కలర్స్ పెయింట్స్‌తో వేశారు. చిత్రకారుడు తన చిత్రంలో గురువారం గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ నుంచి లండన్ వెళ్లేందుకు బయలు దేరిన విమానం 59సెకన్లలో ఎయిర్‌పోర్టు సమీపంలో మెడికల్‌కాలేజీ హాస్టల్‌పై కూలడంతో విమానంలో వున్న 240మంది ప్రయాణికులు, మెడికల్ కాలేజీ విద్యార్థులు 50మంది మరణించారు. చిత్రకారుడు ఈచిత్రంలో విమాన ప్రమాదంలో ఎగిసిన మంటల్లో భయాందోళనతో, ఆర్తనాదాలతో మరణించిన వారు, గుర్తుపట్టలేని మృతదేహాలు, తెగిన శరీర భాగాలు, రక్తపు మాంసపు ముద్దలు, ఇంతమందికి చావుకు కారణమైన బోయింగ్ విమానాన్ని ఇలా చిత్రంలో చూపించారు. **- నంద్యాల కల్చరల్, ఆంధ్రజ్యోతి**

అభివృద్ధిపై అధ్యయనం

నంద్యాల రూరల్ జూన్ 13 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధిపై అధ్యయనం చేయడానికి బిహార్ రాష్ట్రానికి చెందిన 35 గ్రామాల సర్పంచ్ బృందం మండలంలోని పాండురంగాపురం గ్రామానికి వచ్చింది. శుక్రవారం ఎన్ఐఆర్‌డీ (పీఆర్) సెంటర్ హెడ్ అశోక్‌కుమార్‌బ ంజా, ఏపీ, తెలంగాణ కన్సల్టెంట్స్ నాగేశ్వరరావు, ఆశాలత పర్యవేక్షణలో పాండురంగాపురాన్ని సందర్శించారు. ఈసందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాయోజిత పథకాలు, నిధుల విడుదల, అభివృద్ధి పనుల నిర్మాణం, ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థలను సంబంధిత అధికారులు సర్పంచ్‌లకు వివరించారు. ప్రభుత్వం నుంచి ప్రయోజనాలు అందుకున్న ప్రజలు ప్రభుత్వానికి పన్నుల రూపంలో చెల్లించే పన్నులను విపులీకరించారు. గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం 11మందితో కమిటీ నియమించినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలోని ప్రజలు చక్కటి అవగాహనతో భావతరాలకు ఆదర్శంగా నిలిచేందుకోసం స్వయం కృషితో ముందుకు సాగే విధివిధానాలను తెలుసుకున్నారు. స్వయం ఉపాధి రంగాల్లో జీవన వికాస నైపుణ్యాలను ఎలా సాధించగలిగారో వివరించారు. ప్రభుత్వ సహకారంతో కాకుండా స్వయం సంవృద్ధితో సాధించిన అభివృద్ధికి పాండురంగాపురానికి పలు అవార్డులు దక్కడంతో అధ్యయనం కోసం వచ్చిన బిహార్ సర్పంచ్‌లు గ్రామస్థులను అభినందించారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో రాంబాబు, ఎంపీడీవో సుగుణశ్రీ, డిప్యూటీ ఎంపీడీవో శివనాగజ్యోతి, సర్పంచ్ జోలావతి తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డు లోన్లు పొందండి

- మత్స్యకారుల జిల్లా సహకార సంఘం చైర్మన్ నవీన్ కుమార్



మాట్లాడుతున్న చైర్మన్ నవీన్ కుమార్

కర్నూలు అగ్రికల్చర్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం మత్స్యకారుల సంక్షేమానికి ఎన్నో పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తోందని వీటిని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఉమ్మడి జిల్లా మత్స్య సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ బీఎస్ నవీన్ కుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నవీన్ కుమార్ అధ్యక్షతన కర్నూలు మత్స్య శాఖ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని మత్స్యకార సంఘాల ప్రతినిధులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ రంగనాథబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ నవీన్‌కుమార్ మాట్లాడుతూ కిసాన్ క్రెడిట్ కార్డు లోన్లను అర్హతగల మత్స్యకారులందరూ వినియోగించుకోవాలని సూచించారు. కిసాన్ క్రెడిట్ కార్డును ఏ విధంగా పొందాలో.. లీడ్ బ్యాంకు మేనేజర్ రామచంద్ర రావు మత్స్యకారులకు అవగాహన కల్పించారు. అనంతరం మత్స్య సహకార శాఖ డిప్యూటీ డైరెక్టర్ రంగనాథబాబు మాట్లాడుతూ మన చెరువు - మన సీడ్ అనే నినాదంతో మత్స్యకారులు చేపల సీడ్‌ను స్వయంగా పెంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నంద్యాల జాయింట్ డైరెక్టర్ రాఘవరెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ రంగనాథబాబు జిల్లాలోని సుమారు 100 మత్స్యకార సంఘాలకు వేయి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో సంఘాల ప్రతినిధులు వీరేష్, శ్రీనివాసులు, డైరెక్టర్లు భాస్కర్, శేఖర్, నాగేషులు, నాగేష్, మద్దిలేటి, ఏడీఏ సంధ్యారాణి, ఎఫ్‌డీవోలు మద్దిలేటి, మల్లికార్జున, నాగార్జున పాల్గొన్నారు.

బెలుం గుహలకు ప్రాచుర్యం..





బెలుం గుహల ప్రధాన ద్వారం, గుహల అందాలను తిలకిస్తున్న పర్యాటకులు

- భౌగోళిక వారసత్వ గుర్తింపునిచ్చిన జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా
- దేశ పర్యాటక పటంలో దక్కనున్న ప్రత్యేక స్థానం
- అంతర్జాతీయంగా ప్రచారం దక్కే అవకాశం

కొలిమిగుండ్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): కొన్ని వేల సంవత్సరాల క్రితం నదీ ప్రవాహంతో సహజ సిద్ధంగా ఏర్పడిన బెలుం గుహలకు మరింత అరుదైన గుర్తింపు దక్కింది. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బెలుం గుహలను భౌగోళిక వారసత్వ ప్రదేశంగా గుర్తిస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలోనే హిమయాత్ గుహల తర్వాత రెండో అతి పెద్ద గుహలుగా, దేశంలో అతి పొడవైన గుహలుగా బెలుం గుహలు ప్రసిద్ధి కెక్కాయి. నిత్యం దేశ విదేశీ పర్యాటకులతో కళకళలాడుతున్న బెలుం గుహలు ప్రవేశ రుసుం ద్వారా రూ.1కోటి నుండి రూ.1.50కోట్ల వరకు పర్యాటక శాఖకు ఆదాయాన్ని గడిస్తున్నాయి. ఈ గుహలను మొట్ట మొదటగా 1884లో ఐరోపాకు చెందిన రాబర్ట్ బ్రూస్‌ఫూటే వెలుగులోకి తెచ్చారు. ఆ తర్వాత 1982-84 మధ్య కాలంలో హెచ్‌డి గేబర్ అనే పశ్చిమ జర్మనీకి చెందిన గుహల పరిశోధకుడు తన బృందంతో గుహల్లో పరిశోధన జరిపారు. టార్చ్ లైట్ల సహాయంతో 3.225 కిలోమీటర్లు లోపలికి వెళ్లి, పరిశోధించి, గుహల మ్యాప్‌ను రూపొందించారు. అనంతరం 1989లో ఏపీ ఆర్కియాలజీ డిపార్టుమెంట్ వారు గుహలను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. 1997లో ఆల్ ఇండియా రేడియో బృందం స్థానికుల సహాయంతో గుహలను సందర్శించి, మొట్టమొదటగా ప్రత్యేక కథనాన్ని ఆకాశవాణి ద్వారా ప్రపంచానికి తెలియజేశారు. 2000 సంవత్సరంలో ఏపీ టూరిజం శాఖ వీటిని అభివృద్ధి చేసింది. రూ.1 కోటికి పైగా నిధులతో గుహల్లో లైటింగ్, సీసీ రోడ్డు, ఆక్సిజన్ కోసం బ్లోయర్స్, వాటర్ ఫౌంటెన్లు, వంతెనలు తదితర ఏర్పాట్లు చేశారు. 2003లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో అప్పటి పర్యాటక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ గుహలను జాతికి అంకితం చేశారు.

బెలుం గుహల చరిత్ర

ఆసియా ఖండానికే తలమానికంగా ఉన్న బెలుం గుహల పొడవు సుమారు 2,114 మీటర్లు. ప్రపంచంలో ప్రథమ స్థానంలో అమెరికాలోని హిమయాత్ గుహలుండగా, రెండో స్థానంలో బెలుం గుహలు ఉండడం గర్వించ దగ్గ విషయం. బెలుం గ్రామానికి దగ్గరగా, బెలుంలో ఉండే మరో గుహ(బావి)తో ఇవి అనుబంధంగా ఉండటంతో బెలుం గుహలుగా ప్రాచుర్యం లభించింది. బెలుం గుహలకు మూడు ముఖ ద్వారాలు ఉన్నాయి. ఒకటి గుహల్లోకి వెళ్లే ద్వారం అయితే రెండోది బెలుం గుహలకు 2 కిలోమీటర్ల దూరంలో బెలుం గ్రామంలో ఉంది. ఇది ఎప్పూడూ నీటితో నిండి ఉంటుంది. దీన్ని గ్రామస్థులు దిగుడు బావిగా ఉపయోగిస్తున్నారు. ఇక మూడోది గుహల్లోకి ప్రవేశించే ద్వారం పక్కనే కనిపిస్తుంది. గుహల్లోకి ప్రవేశించగానే లోపల 100 మీటర్ల విశాలంతో రహదారి కనిపిస్తుంది. ఎత్తు 20 మీటర్లకు పైబడి కనిపిస్తుంది. అలా కొంత దూరం లోపలికి వెళితే 50 మీటర్లు వెడల్పుమరింత లోపలికి వెళితే ఒక్క మనిషి మాత్రమే లోపలికి వెళ్లగలిగే ఇరుకుగా ఉన్నాయి. ఇంత చిన్న చిన్న పాయలుగా విడిపోయిన గుహలను పర్యాటక శాఖ ఇప్పటికీ అభివృద్ధి చేయకపోయింది. మరోవైపు ఈ బెలుం గుహలకు అనంతపురం జిల్లా గుత్తి గుహలతో అనుసంధానం ఉందనే ప్రచారం ఉంది. తాజా గుర్తింపుతో బెలుం గుహలకు మరింత ప్రత్యేకత ఏర్పడింది.

నేడు ఉస్మానియాకు మంత్రి టీజీ భరత్

• కళాశాలలో నూతన భవన ప్రారంభోత్సవం



కర్నూలు అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఉస్మానియా కళాశాలలో రూ.1.40 కోట్ల రూసా నిధులతో నిర్మించిన నూతన భవన ప్రారంభోత్సవానికి మంత్రి టీజీ భరత్ హాజరవుతారని కళాశాల కరస్పాండెంట్ అజ్రాజావేద్ తెలిపారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. శనివారం ఉదయం 11 గంటలకు 4 తరగతి గదులు, రెండు ల్యాబ్‌లను మంత్రి ప్రారంభిస్తారని పేర్కొన్నారు. కలెక్టర్ రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ నవ్య, ఎంపీ బస్తిపాటి నాగరాజు, మేయర్ బీవై రామయ్య, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కార్పొరేషన్ కమిషనర్ రవీంద్రబాబు పాల్గొంటారని తెలిపారు.

బెలుం గుహలకు వారసత్వ గుర్తింపుపై మంత్రి బీసీ హర్షం



బనగానపల్లె, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన బెలుం గుహలకు భౌగోళిక వారసత్వ గుర్తింపు లభించడంపై రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం ఆయన బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ బెలుం గుహలను ప్రత్యేక వారసత్వ ప్రదేశంగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించడం సంతోషకరమని అన్నారు. దేశ పర్యాటక ప్రదేశాల పటంలో బనగానపల్లె నియోజకవర్గంలో ఉన్న బెలుం గుహలకు స్థానం దక్కడం మనకందరికీ గర్వకారణం అన్నారు.

బైకులు ఢీ.. యువకుడి మృతి

• మరో ఇద్దరికి తీవ్రగాయాలు

మంత్రాలయం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుగూరు ఎస్ఎస్ ట్యాంకు క్రాస్‌రోడ్డు వద్ద గురువారం రాత్రి రెండు రెండు బైకులు ఢీ కొని యువకుడు మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఎస్ఐ శివాంజల్ శుక్రవారం తెలిపిన మేరకు.. ఎమ్మిగ నూరు మండలం బనవాసికి చెందిన కురువ శివ(22) కంబాలదిన్నెలో ఏరువాక పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొని భార్య గ్రామమైన మంత్రాలయానికి బైక్‌పై బయలుదేరాడు. అదే సమయంలో ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన బోయ జక్కుల నరసింహులు, ఈడిగ వీరేష్ సుంకేశ్వరి గ్రామం నుంచి స్వగ్రామానికి మరో బైక్‌పై వస్తుండగా.. సుగూరు ఎస్ఎస్ ట్యాంకు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్నాయి. కురువ శివ పక్కనే ఉన్న నీటి తొట్టిలో పడి ఊపిరాడక అక్కడికక్కడే మృతి చెందగా, మిగతా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన ఇద్దరిని ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించారు. మృతుడు శివకు మంత్రాలయానికి చెందిన శైలజతో ఏడాది క్రితమే వివాహమైంది. భార్య తొమ్మిది నెలల గర్భవతి. మంత్రాలయం ఎస్ఐ శివాంజల్ కేసు నమోదు చేసి మృత దేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వాసపత్రికి తరలించారు. భార్య శైలజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

కోడుమూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గోరంట్ల మజరా కొత్తపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో ఒక ఎద్దు మృతి చెందింది. యజమానితోపాటు మరో ఎద్దు గాయపడింది. శుక్రవారం కంచి రవి అనే రైతు తన ఎద్దులతో మరో రైతు పొలంలో పత్తి పంటకు ఎరువు వేయడానికి బాడుగకు వెళ్లాడు. పత్తి పంటలో ఎరువు వేస్తుండగా బోరు మోటారుకు కట్టెలపై తగిలించిన విద్యుత్ తీగలు గెడం ఇనుప నగలకు తగిలి కిందపడ్డాయి. ఈ ప్రమాదంలో విద్యుదాఘాతానికి గెడంపైన ఉన్న రవి పొలంలో పడిపోయాడు. ఎద్దులు అలాగే ముందుకెళ్లాయి. దీంతో ఒక ఎద్దు కాళ్లకు విద్యుత్‌తీగ తగిలడంతో అక్కడే మృతి చెందింది. ఇది గమనించిన పక్క పొలంలో ఉన్న రైతులు పరుగున వెళ్లి ట్రాన్స్‌ఫారం వద్ద సరఫరా నిలిపివేశారు. గాయపడిన యజమాని రవిని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో మరో ఎద్దు కూడా గాయపడింది. సుమారు రూ. లక్ష విలువ చేసే ఎద్దు మృతి చెందడంతో కుటుంబసభ్యులు విలపించారు.

జొన్నగిరిలో చోరీ..

• రూ.లక్ష నగదు, 3 తులాల బంగారం అపహరణ



దొంగలు పగులకొట్టిన బీరువా

తుగ్గలి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం పగులకొట్టి బీరువా తెరిచి రూ.లక్ష నగదు, మూడు తులాల బంగారు నగలను దుండగులు దోచుకెళ్లారు. మండలంలోని జొన్నగిరికి చెందిన పార్వతయ్య శెట్టి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం సాయంత్రం మంత్రాలయానికి స్వామివారి దర్శనం కోసం వెళ్లి తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా.. ఇంట్లో చోరీ గురైందని గుర్తించారు. జొన్నగిరి పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూజ్ టీమ్‌లను పిలిపించి తనిఖీ చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు పత్తికొండ రూరల్ సీఐ పులిశేఖర్, జొన్నగిరి ఎస్ఐ మల్లికార్జున కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గౌతమ బుద్ధుడి సాక్షిగా యోగాసనాలు



యోగాసనాలు వేస్తున్న ప్రజలు

కొలిమిగుండ్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ పర్యాటక కేంద్రం బెలుం గుహల ఆవరణంలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల, డివిజన్ స్థాయి ఉద్యోగులతో పాటు, వివిధ వర్గాల ప్రజలు పాల్గొని ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో నరసింహులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాలకు నంద్యాల జిల్లాలో ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. నిత్యం యోగా సాధనతో మనిషి సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చన్నారు. ప్రతి మనిషి దైనందిన జీవితంలో యోగా భాగం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, ఏపీ టూరిజం శాఖ పీడీ సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఎస్సీ , ఆయుష్ అధికారి యశోద, డోన్ ఆర్డీవో నరసింహులు, డిఎల్ డీవో నరసింహారెడ్డి, కొలిమిగుండ్ల, అవుకు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రజలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్డీవో నరసింహులు

సంగమేశ్వరుడిని చుట్టుముడుతున్న కృష్ణమ్మ

• శ్రీశైలానికి పోటెత్తుతున్న వరద
• కనువిందు చేస్తున్న ప్రకృతి అందాలు
• ఉపాధి పొందుతున్న మత్స్యకారులు
• నేడు గర్భాలయంలోకి నదీ జలాలు ప్రవేశించే అవకాశం



సంగమేశ్వర ఆలయానికి నలువైపులా చేరుతున్న కృష్ణా జలాలు

ఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సప్తనదుల సంగమేశ్వర క్షేత్రం నదీజలాల నడుమ ద్వీపకల్పంగా దర్శనమిస్తోంది. ఎగువ రాష్ట్రాల్లో కురిసిన భారీవర్షాలతో కొన్నిరోజులుగా శ్రీశైలానికి వరద కొనసాగుతోంది. దీంతో శ్రీశైలం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ ప్రదేశంలో వెలసిన సంగమేశ్వర క్షేత్రాన్ని నదీజలాలు రోజురోజుకూ ముంచెత్తుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం 6గంటల సమయానికి శ్రీశైల జలాశయానికి జూరాల ప్రాజెక్ట్ నుంచి 15241 క్యూసెక్కులు, సుంకేసుల జలాశయం నుంచి 21,895 క్యూసెక్కుల చొప్పున మొత్తం 37139 క్యూసెక్కుల వరద వచ్చిచేరుతోంది. దీంతో జలాశయంలో 57.1874 టీఎంసీల నీటి నిల్వలతో పాటు 836.70అడుగుల నీటిమట్టం నమోదైంది. ఈ లెక్కన సంగమేశ్వరాలయం పశ్చిమ ద్వారంలోని చివరి మెట్టువరకు నదీజలాలు వచ్చి చేరాయి. అదేక్రమంలో ఆలయానికి చేరుకునే రహదారి మినహాయించి అన్ని వైపుల వరద జలాలు చుట్టుముట్టడంతో ప్రస్తుతం క్షేత్రం ద్వీపకల్పంగా కనిపిస్తోంది. దిగువ పుష్కర ఘాట్ వద్దకు నదీ జలాలు సమృద్ధిగా చేరుకున్నాయి. కొన్ని రోజులుగా శ్రీశైల జలాశయానికి స్వల్పంగా వరద కొనసాగుతున్నప్పటికీ అదేస్థాయిలో విద్యుత్ ఉత్పత్తితో పాటు పలు సాగునీటి పథకాలకు నీటి విడుదల కొనసాగుతుండటంతో నీటిమట్టం నిలకడగా ఉంటుంది. శ్రీశైలానికి వరద ప్రవాహం కొంత మేర పెరిగింది. ఇదే ప్రవాహం కొనసాగితే శనివారం గర్భాలయంలోకి నదీజలాలు ప్రవేశించే అవకాశం ఉంది.



పశ్చిమ ద్వారం చివరి మెట్టు వరకు చేరిన వరదజలాలు

శ్రీశైల జలాశయం నీటిమట్టం ఆధారంగానే..

శ్రీశైల జలాశయం నీటిమట్టం ఆధారంగానే సంగమేశ్వర క్షేత్ర జలాధివాసం జరగడం పరిపాటిగా వస్తోంది. శ్రీశైల జలాశయంలో 839 అడుగుల నీటిమట్టం నమోదైతే సంగమేశ్వరంలోని గర్భాలయంలోకి నదీజలాలు ప్రవేశిస్తాయి. 854 అడుగులకు చేరుకున్నటయితే ముఖమంటపం, 865అడుగులకు ఆలయం శిఖరం పూర్తిగా నీటమునగనుంది. కాగా శ్రీశైలం జలాశయం వెనకతట్టు జలాల్లో 1981లో జలాధివాసమైన సంగమేశ్వరుడు సుమారు 22ఏళ్ల తర్వాత 2003లో తొలిసారిగా నదీజలాల నుంచి బయల్పడ్డాడు. సంగమేశ్వరుడు వేపదారు శివలింగం ప్రతిఏటా ఎనిమిది నెలల పాటు సప్త నదీజలాల్లో జలాధివాసమై నాలుగు నెలలు భక్తులచే పూజలందుకుంటున్నాడు. ఈ ఏడాది మార్చి నెలలో నదీజలాల నుంచి ఆలయం పూర్తిగా బయల్పడి తిరిగి నాలుగు నెలలకు జలాధివాసానికి సిద్ధమవ్వడం గమనార్హం.

ఆధ్యాత్మికతతో పాటు..

సప్తనదుల సంగమేశ్వరం క్షేత్రం ఆధ్యాత్మికతతో పాటు ప్రకృతి అందాలతో కనువిందు చేస్తోంది. శ్రీశైల జలాశయానికి వరద కొనసాగుతుండటంతో చెంతనే సప్తనదీ జలాల పరవళ్లతో పాటు చుట్టు నల్లమల పచ్చటి అందాలు అక్కడికి వచ్చిన వారిని మంత్రముగ్ధుల్ని చేస్తున్నాయి. మత్స్యకారుల జీవన విధానం ఆశ్చర్యాన్ని కల్గిస్తోంది. ప్రస్తుతం సంగమేశ్వర క్షేత్రంలో వరద ప్రవాహం ఉండటంతో ఈ సమయంలో చేపల వేట అధికంగా ఉంటుందని మత్స్యకారులు కుటుంబసమేతంగా చేపల వేటను కొనసాగిస్తున్నారు. ఉదయాన్నే ఓ విడత పుట్టీలపై నదీజలాల్లో ప్రయాణించి వలలు వేస్తారు. ఆ తర్వాత మరుసటి రోజు వలలను తిరిగి సేకరించి అందులో చిక్కిన చేపలను పడుతున్నారు. ఈ రకంగా సేకరించిన చేపలను విక్రయించుకుని తమ జీవనాన్ని సాగిస్తున్నారు. కృష్ణాతీరం నుంచి ఇతర ప్రాంతాలకు చేపలను ఎగుమతి చేసే వాహనాల డ్రైవర్ల ద్వారా నిత్యావసర సరుకులను తెప్పించుకుని బయటి ప్రపంచంతో ఏ మాత్రం సంబంధం లేకుండా కృష్ణాతీరంలోనే గడిపేస్తున్నారు. కనీసం రాత్రివేళల్లో విద్యుత్ సదుపాయం లేకున్నప్పటికీ కృష్ణమ్మ సవ్వడులు, ఆకాశంలోని వెన్నెలే వారికి అండదండలుగా నిలుస్తున్నాయి. శ్రీశైలం జలాశయంలో నీటినిల్వలు తగ్గే వరకు ప్రతిరోజు వారి జీవనపోరాటం బిజీబిజీగా గడుస్తోంది.

సిద్ధమైన మరబోట్లు



సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా..

• నగర పాలక సంస్థ కార్మికులతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి



తిక్కారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

కర్నూలు అర్బన్, జూన్ 13(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ మీది.. మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టీడీపీ జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి అన్నారు. శుక్ర వారం జిల్లా తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్మిక నాయకులు మాట్లాడుతూ అత్యవసర విభాగంలోని నీటి సరఫరా, వీధి దీపాల కార్మికులకు, ఇంజనీరింగ్ టెక్నికల్, నాన్ టెక్నికల్ విభాగాల్లో పని చేస్తున్న వారికి వేతనాలు రూ 29,200, రూ. 24,500 చెల్లించాలని కోరారు. వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయ్యాలని, 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను క్రమబద్ధీకరంచాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు రూ. 10లక్షలు, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. వీటికి స్పందించిన జిల్లా అధ్యక్షుడు తిక్కారెడ్డి మాట్లాడుతూ సంబంధిత మంత్రి, సీఎం చంద్రబాబు దృష్టికి ఈ సమస్యలను తీసికెళతానని అన్నారు. కార్మిక నాయకులు మనోహర్, నాగశేషులు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలపై దూసుకెళ్లిన కారు

• ఒకరు మృతి
• ఆరుగురికి గాయాలు

ఆళ్ళగడ్డ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల గ్రామ సమీపంలో హైవేపై వెళుతున్న మూడు ద్విచక్రవాహనదారులపై కారు దూసుకొని వెళ్లడంతో నందిని(18) అనే యువతి మృతిచెందగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామానికి చెందిన ప్లాస్టిక్ వస్తువులు అమ్ముకునే చిరు వ్యాపారులు ఆరుగురు బైక్‌లపై ఆళ్లగడ్డకు వస్తుండగా కడప వైపు వెళుతున్న కారు ఈ మూడు బైకులను వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నందిని అక్కడికక్కడే మృతిచెందగా రత్నవేలు, రామయ్య, సుజాత, చిన్నరామయ్యతో పాటు మరో ఇద్దరు గాయపడ్డారు. వీరిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరి కొంతమంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. రూరల్ పోలీస్‌స్టేషన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

లైనింగ్ కూలిపోవడం ఏమిటి?

• హెచ్ఎన్ఎస్ఎస్ పనులు నాణ్యతతో చేపట్టాలి
• 75 చెరువులకు నీరు నింపాలి
• యూరియా కొరత రాకుండా చూడండి
• జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి
• ముగిసిన జడ్పీ స్థాయి సంఘ సమావేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి

కర్నూలు, న్యూసిటీ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పత్తికొండ నియోజకవర్గంలో హెచ్ఎన్ ఎస్ఎస్(హంద్రీనీవా సుజల స్రవంతి) కాలువకు సంబంధించి లైనింగ్ పనులు వేసి ఒక్కరోజులోనే కూలిపోవడం ఏమిటని అధికారులపై జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జడ్పీ మినీ సమావేశం భవనంలో ఏడు స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. చైర్మన్ అధ్యక్షత వహించగా సీఈవో నాసరరెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో జరుగుతున్న వివిధ శాఖలకు సంబంధించి అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని ఆదేశించారు. ఉమ్మడి జిల్లాలో హెచ్ఎన్ఎస్ఎస్ లైనింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. 75 చెరువులకు వెంటనే నీరు నింపాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న జాతీయ రహదారులకు సంబంధించి స్థానిక ప్రజల సలహాలు తీసుకోవాలన్నారు.

గతేడాది యూరియా కొరత ఉందని, ఈ సంవత్సరమైనా సమస్య రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. బ్యాంకుల్లో రైతులకు సబ్సిడీ రుణాలివ్వడం లేదని అధికారులు క్షేత్రస్థాయి లో పరిశీలించాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారు లకు తాగునీటి కోసం నిధులు మంజూరు చేసినా బిల్లులను సమర్పించడంలో నిర్లక్ష్యం ఎందుకు వహి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులిచ్చాక కూడా పనులు చేయకుంటే ఎలా అని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ, ఉమెన్ వెల్ఫేర్ కింద మంజూరు చేసిన నిధులకు సంబంధించి పూర్తి స్థాయి బిల్లులను జడ్పీకి త్వరితగతిన పంపాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఈవో వెంకట సుబ్బారెడ్డి, చైర్మన్ సీసీ అశ్విని కుమార్, పరిపాలన అధికారి జితేంద్ర, జడ్పీటీసీలు, సుంకన్న, రంగనాథగౌడు, సుధాకర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

అధికారులు గైర్హాజరు

స్థాయి సంఘ సమావేశాలకు ఉమ్మడి జిల్లాల కీలక శాఖ అధికారులు హాజరు కాలేదు. దీంతో కిందిస్థాయి అధికారులు హాజరు కావడంతో చైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. 60 రోజులకు ఒక్కసారి జరిగే స్థాయి సంఘ సమావేశాలకు జిల్లా అధికారులు రాకుంటే ఎలా అని ప్రశ్నించారు.

తీర్మానాలు:

జిల్లా పరిషత్ చైర్మన్ పాత భవనాన్ని 2019లో రత్నమయ్య అనే హోటల్ యజమాని హోటల్ నిర్వహణ కోసం దక్కించుకున్నారు. దానికి మరమ్మతులు చేసుకోవాల్సింది పోయి నేలమట్టం చేశాడు. దీనిపై జడ్పీ అధికారులు కోర్టును ఆశ్రయించారు. ఇటీవల కాలంలో రత్నమయ్యకు అనుకూలంగా కోర్టు నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ క్రమంలో పాతభవనాన్ని యథావిధిగా నిర్మించడానికి రూ.1.25 కోట్లు ఖర్చు అవుతుందని పీఆర్ అధికారులు అంచనాలు వేశారు. ఈ నేపథ్యంలో హోటల్ యజమాని రూ.1.25 కోట్లు జడ్పీకి డిపాజిట్ చేయాలని సమావేశంలో తీర్మానించారు.

• డివిజనల్ డెవపల్‌మెంట్ కార్యాలయాల మరమ్మతులకు నిధులు మంజూరు చేసే విధంగా తీర్మానించారు. గడివేముల మండలంలో ఆర్‌వో ప్లాంటు నిర్మించరాదని తీర్మానించారు. జడ్పీ ఆవరణలో ఉన్న వాణిజ్య ప్రకటనలకు సంబంధించి గతంలో ఉన్న యజమాని వచ్చే సంవత్సరం మార్చి వరకు గడవు అడిగారు. అయితే పాతబకాయిలు చెల్లిస్తేనే గడువు పెంచేలా తీర్మానించారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు..

పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు అల్లాడుతున్నారని, ప్రభుత్వం రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. అర్హులందరికీ బీమా వర్తింపజేయాలి. దేవనకొండ మండలం కుంకనూరులో ఓవర్‌హెడ్ ట్యాంకు శిథిలావస్థకు చేరింది. మరమ్మతులు చేపట్టాలి. మద్దికెర మండలంలో జగనన్న కాలనీలో జేజేఎం కింద చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని జడ్పీటీసీ కోరారు. - సుధాకర్‌రెడ్డి, జడ్పీటీసీ, కొత్తపల్లి

కడుపునొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

• ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

సి.బెళగల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కడుపునొప్పి తాళలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈఘటన మండలంలోని పోలకల్ గ్రామంలో జరగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చినట్లు ఎస్ఐ పరమేష్‌నాయక్ తెలిపారు. వివరాలు.. గ్రామంలోని పీహెచ్‌సీ పక్కన శిథిలావస్థలో ఉన్న పాత భవనంలో నుంచి దుర్వాసన వస్తుండటంతో శుక్రవారం వైద్యసిబ్బంది చూడగా ఓ యువకుడి మృతదేహం కనిపించింది. వారు ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. మృతదేహాన్ని పరిశీలించగా నాలుగు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకొని ఉంటాడని అనుమానం వ్యక్తంచేస్తున్నారు.మృతుడు గ్రామానికి చెందిన ఆదెక్క, పెద్దరంగన్న దంపతుల కుమారుడు రామకృష్ణ(36)గా గుర్తించారు. తల్లిని విచారించగా తన కొడుకుకు తరచూ కడుపునొప్పి వచ్చేదని, దీంతో మాత్రలు తెచ్చు కుంటానని నాలుగురోజుల క్రితం వెళ్లినట్లు తెలిపింది. ఇప్పటికీ తిరిగి రాలేదని, ఇలా ఆత్మహత్య చేసుకుంటాడని అనుకోలేదని కన్నీటి పర్యంతమైంది. మృతుడికి భార్య, ముగ్గురు కూతుళ్లు, ఉన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



CHANGE OF NAME

I, **Mohammed Haneef** (Old Name) S/o.Mohammed Ismail Sab, R/o.H.No:18/1219-12-20-B, 1st Floor, Shakthi Nagar, Yemmiganur-518360, Kurnool dist, AP., I have changed my name as **Shaik Mahammad Haneef** (Old Name) S/o.Mohammed Ismail Sab

AJL-KNL

సర్వీసెస్

ప్రముఖ బ్యాంకింగ్ & ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు OffRole Employes కావలెను. వ.30 పైః అర్హులు. ఏదేని డిగ్రీ, గృహిణులు, రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రభుత్వ / ప్రైవేట్ ఉద్యోగులు (M/F) Cell: **94940 14142.**

AJL-236666

ఎడ్యుకేషన్

రాయలసీమ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షణలో ఎస్.సి.ఇ., బి.సి., లంబాడి, సుగాలి, ఎరుకుల, చెంచు, ఎస్టీ విద్యార్థులకు ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకు ఉచిత విద్యా త్వరపడండి. తీసుకొని రావలసిన సర్టిఫికేట్స్ : క్యాస్ట్ మరియు విద్యార్థి చదువుతున్న పాఠశాల నుండి స్టడీ సర్టిఫికేట్, బియ్యం కార్డ్, తల్లిదండ్రుల ఆధార్ కార్డు తీసుకొని రావలసి ఉంటుంది. టీచర్స్ కావలెను. వివరములకు : బాలచంద్ర సమత విద్యా నికేతన్, టెక్కే, నంద్యాల. సెల్ : **93988 37182.**

AJL-236614

CHANGE OF NAME

I, **MANIYAR ZAHEER** (Old Name) R/o.H.No:5-220, Chinna Ranga Raju Street, Kurnool dist, AP., have Changed my name as **MOLLA ZAHEER** (New Name) S/o.MOLLA JOHAR

AJL-236565

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర: **7382114647.**

AJA- 237592

FOR ADVERTISEMENTS CONTACT.
Cell: 99854 11369

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/ క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటన దారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి



కుందూలో యథేచ్ఛగా తవ్వకాలు

● ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వైనం
● చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



బండిఆత్మకూరులో కుందూనదిలో ఎక్స్‌కవేటర్ ఇసుకను తీస్తున్న దృశ్యం



సంతజూటూరులో ఇసుక లోడ్‌తో వెళ్తన్న ట్రాక్టర్



సంతజూటూరులో వ్యాపార సముదాయాల వద్ద నిల్వ చేసిన ఇసుక

బండిఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): బండిఆత్మకూరు మండలంలోని కుందూనదిలో గ్రామ కమిటీల పేరుతో అధికార, ప్రతిపక్ష నాయకుల పరస్పర సహకారంతో ఇష్టారాజ్యంగా ఇసుక త్రవ్వకాలు చేస్తున్నారు. బండిఆత్మకూరులో, సంతజూటూరు గ్రామాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులు రైతుల, గ్రామస్థుల పేరిట ఎక్స్‌కావేటర్ల సాయంతో ట్రాక్టర్లలో వేలాది ట్రిప్పులు ఇసుకను తరలించారు. బండిత్మకూరు కుందూ వంతెనకు ఎగువన, దిగువన గ్రావెల్‌ను తీయటంతో ఇప్పటికే దెబ్బతిన్న వంతెన దిమ్మెలకు ప్రమాదం పొంచి ఉంది. ఇది ఇలా ఉండగా సంతజూటూరు పికప్ అనకట్ట వద్ద కుందూనది, కేసీ కెనాల్‌ల సంగమం, ఇక్కడ నుంచి మళ్లీ వేరువేరుగా నీరు విడిపోతాయి. అయితే అనకట్ట ఎగువ సమీపంలో ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. అయితే సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ట్రాక్టర్ ఇసుక రూ.500 నుంచి 800 దాకా విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

బండిఆత్మకూరు మండలంలో జరుగుతున్న కుందూనదిలో త్రవ్వకాలు ఉదయం నుంచి తన దృష్టికి వచ్చిందన్నారు.గతంలో, ఇప్పుడు జరుగుతున్న ఈ త్రవ్వకాల విషయం ఈ రోజు ఉదయం నుంచి తనకు ఎన్నో ఫిర్యాదులు ప్రజల నుంచి, ఇతరుల నుంచి అందాయని, రేపే పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

● రాజకుమారి, కలెక్టర్

రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: డీటీవో



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీటీవో ఐశ్వర్యారెడ్డి

పాణ్యం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నియమాలు పాటించాలని జిల్లా రవాణాశాఖాధికారి ఐశ్వర్యారెడ్డి సూచించారు. రహదారి భద్రతా అవగాహన సదస్సులో భాగంగా శుక్రవారం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యాసంస్థల బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ సమర్థవంతంగా వాహనాలు నడపాలన్నారు. సురక్షితంగా పిల్లలను తమ గమ్యానికి చేర్చాలన్నారు. బస్సు సక్రమంగా పనిచేస్తుందోలేదో బయలుదేరే ముందు పరీక్షించుకోవాలన్నారు. హారన్లు, లైట్లు బ్రేకులు, టైర్లు సక్రమంగా ఉండేలా గమనించుకోవాలన్నారు. వాహనం వేగ నియంత్రణలో నడపాలన్నారు. మద్యం తాగి వాహనం నడపకూడదన్నారు. నంద్యాల ట్రాఫిక్ సీఐ మల్లికార్జున గుప్తా మట్లాడుతూ బస్సుల్లో సీసీ కెమెరాలు, మిర్రర్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రతి వాహనానికి ఒక అటెండర్ తప్పని సరిగా ఉండాలని, పిల్లలను రోడ్డు దాటించి తమ తల్లిదండ్రులకు అప్పజెప్పాలన్నారు. బస్సులు కండిషన్‌లో ఉండేలా యాజమాన్యం చర్యలు చేపట్టాలన్నారు. ఎంవీఐ శ్రీకాంత్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్ డ్రైవర్లు పాల్గొన్నారు.

రైతులకు అండగా ఉంటాం

● నంద్యాల మార్కెట్ యార్డు చైర్మన్ హరిబాబు



బాధ్యతలు స్వీకరిస్తున్న హరిబాబు

నంద్యాల ఎడ్యుకేషన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నంద్యాల మార్కెట్ యార్డులో రైతుల అభ్యున్నతికి అన్ని చర్యలు తీసుకుంటూ వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని మార్కెట్ యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం శుక్రవారం మార్కెట్‌యార్డు కార్యాలయంలో డిప్యూటీ డైరక్టర్ కల్పన సమక్షంలో చైర్మన్ చాంబర్‌లో హరిబాబు బాధ్యతలు చేపట్టారు. చైర్మన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంద న్నారు. రైతుకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానన్నారు. తనకు అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేశ్, ఎన్ఎండీ ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కుక్కల బెడదను అరికట్టాలి

ఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలో కుక్కల బెడదను అరికట్టాలని సీపీఎం నాయకులు రణధీర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. పట్టణంలోని తోటగేరి, పెద్దపీర్లవీధి, అప్పారావువీధి, పాతబస్టాండ్, గరీబ్‌నగర్, తహసీల్దార్ కార్యాలయం తదితర ఏరియాల్లో కుక్కల బెడద అధికమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పట్టణంలో ప్రతిరోజు ఎక్కడో ఒకచోట కుక్కల దాడిలో జనం గాయపడుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గురువారం ఒక్కరోజు సుమారు 20 మందికిపైగా కుక్క దాడిలో గాయపడ్డారని అన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సీపీఎం నాయకులు రామ్ నాయక్, సురేంద్ర, వీరన్న, షేక్ ఇస్మాయిల్, నాగేశ్వరరావు, భాస్కర్, సద్దాం హుసేన్, జబీవుల్లా తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు ఎక్సైజ్ సీఐగా మోహన్‌రెడ్డి బాధ్యతలు

ఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా మోహన్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ ఎక్సైజ్ సీఐగా విధులు నిర్వర్తిస్తున్న కిశోర్‌కుమార్ ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కడప జిల్లా లక్కిరెడ్డిపల్లి ఎక్సైజ్ స్టేషన్ బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో మడకశిరలోని బార్డర్ మొబైల్ పెట్రోలింగ్ పార్టీ(బీఎంపీపీ)లో ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న మోహన్‌రెడ్డి ఆత్మకూరుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు.

వెలుగోడు ఏవోగా స్వాతి

వెలుగోడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): వెలుగోడు మండల వ్యవసాయశాఖ అధికారిగా స్వాతి బాధ్యతలు చేపట్టారు. వెలుగోడు వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తున్న పవన్‌కుమార్‌ను ఉన్నతాధి కారులు బండిఆత్మకూరుకు బదిలీ చేశారు. నంద్యాల డీఏవో కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్న టీఏప్రస్తుతం డిప్యూటేషన్‌పై బండి ఆత్మకూరు ఏవోగా పనిచేస్తున్న స్వాతిని వెలుగోడుకు బదిలీ చేశారు. దీంతో ఆమె వెలుగోడు చేరుకొని బాధ్యతలు చేపట్టారు.

నేడు యోగాంధ్ర

నంద్యాల మున్సిపాలిటీ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): నంద్యాల పట్టణ శివారుల్లో ఉన్న శ్రీశైలం కుడిగట్టు కాలువ సర్కిల్-2లో శనివారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సూపరింటెండెంట్ ఇంజనీర్ రెడ్డి శేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ భారత దేశ ప్రఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన యోగాతో దీర్ఘాయుస్సు, మానసిక ప్రశాంతత సాధించవచ్చన్నారు. ప్రధాని నరేంద్రమోడీ పిలుపు మేరకు యోగా చేసి చక్కటి మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పొందుతూ ఆరోగ్యభారతావనికి పునాదులు కావాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉందని అభిప్రాయడ్డారు.

చురుకుగా ఎస్సార్బీసీ లైనింగ్ పనులు

నంద్యాల మున్సిపాలిటీ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం కుడిగట్టు కాలువ పరిధిలో లైనింగ్ పనులు చురుకుగా సాగుతున్నట్లు ఎస్ఈ పునార్ధన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి గోరుకల్లు రిజర్వాయర్ వరకు ఉన్న 57 కిలోమీటర్ల పరిధిలో అపరిష్కృతంగా ఉన్న లైనింగ్ పనులు చురుకుగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ మేరకు 25 ట్రఫ్ అక్వడక్ట్‌లకు 10 అక్వడక్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. అక్కడక్కడ ఉన్న సూపర్‌పాసేజ్ పనులు కూడా పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. అక్వడక్ట్, సూపర్ పాసేజ్, లైనింగ్ పనులు పూర్తయితే గండికోట రిజర్వాయర్‌కు వేగంగా నిర్దేశిత కాలపరిధితో నీరందిచ్చవని తెలిపారు. ప్రస్తుతం కాలువ ద్వారా 15 వేల క్యూసెక్కుల నీటిని మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని లైనింగ్ పూర్తయ్యాక 22వేల క్యూసెక్కుల మేరకు గండికోటకు తరలించవచ్చన్నారు. కాగా భవిష్యత్తులో ఎస్సార్బీసీ కాలువ ప్రవాహ సామర్థ్యాన్ని పెంచే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. శ్రీశైలం రిజర్వాయర్ పరిధిలో వరద రోజులు తగ్గుతుండటం గమనార్హమన్నారు.

అనుమతి లేకుండా బోట్లు తిప్పితే చర్యలు



బోటు నిర్వాహకులతో మాట్లాడుతున్న తహసీల్దార్ ఉమారాణి

కొత్తపల్లి, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని శ్రీశైలం రిజర్వాయరులోని కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో అనుమతులు లేనిదే మరబోట్లు తిప్పితే చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఉమారాణి బోటు నిర్వాహకులను హెచ్చరించారు. శుక్రవారం కొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయంలో మండలంలోని సిద్ధేశ్వరం, జానాల, బలపాలతిప్ప, కపిలేశ్వరం, పాతమాడుగుల గ్రామాలకు చెందిన మరబోట్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మరబోట్లకు లైసెన్సులు లేనివారు కాకినాడ పోర్టుకు వెళ్లి అక్కడ నుంచి లైసెన్సులు పొందాలని తెలిపారు. నదిలో మరబోట్లు ఎక్కడి నుంచి ఎక్కడికి తీసుకెళ్లాలనేది రూట్ మ్యాప్ కోసం ఇరిగేషన్ అధికారుల నుంచి అనుమతులు పొందాలన్నారు. అలాగే బోటుకు ఇన్సూరెన్స్ కూడా విజయవాడలో తీసుకోవాలని సూచించారు. అలాగే బోటు నడిపేవారు లైవ్ జాకెట్ ధరించి పరిమితి సంఖ్యలో ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అరుణ, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు

ఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): డోన్ పట్టణంలో జూలై 30, 31 తేదీల్లో జరగనున్న సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆపార్టీ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరులోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నేపథ్యంలో జూలై 30, 31 తేదీల్లో డోన్ పట్టణం కేంద్రంగా జిల్లా సభలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. సభలకు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు బాబా ఫకృద్దిన్, వెంకట శివుడు, అహ్మద్‌హుసేన్, లల్లు, చాంద్‌బాషా, అతావుల్లా, బీసన్న, రవూఫ్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి

నంద్యాల టౌన్, జూన్13 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికులకు డ్రెస్ కోడ్ తప్పనిసరి అని నంద్యాల మున్సిపాలిటీ కమిషనర్ బండి శేషన్న అన్నారు. బాధ్యతలు స్వీకరించిన మరుసటి రోజు నుంచి పట్టణ అభివృద్ధిపై శ్రద్ధ ఉంచారు. శుక్రవారం ఉదయం పలు వార్డుల్లో ఆయన పర్యటించారు. పారిశుధ్య కార్మికులు ఎటువంటి డ్రెస్‌కోడ్ లేకుండా పని చేయడంతో మీరు ఎవరని గుర్తు పట్టాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పని మీరు డ్రెస్ కోడ్ వాడాలన్నారు. మీకు కేటాయించిన వార్డుల్లో ఎస్ ఎస్, పారిశుధ్య విభాగం ఇన్‌స్పెక్టర్లు , పని తీరు మార్చుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పట్టణంలోని పారిశుధ్య పనులను పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేపట్టాలి: సీపీఎం



మిడుతూరులో రోడ్డుపై వరినారు నాటుతున్న నాయకులు

మిడుతూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): రోడ్ల మరమ్మతులు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మిడుతూరు గ్రామంలో బురదమయమైన రోడ్డుపై సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం వరినారు నాటి వినూత్నంగా నిరసన తెలిపారు. సీపీఎం నాయకుడు పక్కీర్ సాహెబ్ మాట్లాడుతూ కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డుపై నీరు నిలిచి బురద మయంగా మారిందని, దీంతో వాహనదారులు, విద్యార్థులు, వృద్ధులు నిత్యం రోడ్డుపై తిరిగే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారులు, నాయకులు స్పందించి రోడ్డుపై వర్షపు నీరు నిలువకుండా మమ్మతులు చేయాలని వారు డిమాండు చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాబు, మద్దిలేటి, రామకృష్ణుడు, రమణయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బేకరీ దగ్ధం



అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైన బేకరీ

ఆత్మకూరు, జూన్ 13(ఆంధ్రజ్యోతి): ఆత్మకూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో శుక్రవారం తెల్లవారురూమున జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదంలో ఓ బేకరి దుకాణం దగ్ధమైంది. అగ్ని మాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో దుకాణంలో వున్న ఫర్నిచర్‌తో పాటు ఆహార పదార్థాలు, ఇతర సామాగ్రి అగ్నికి ఆహుతయ్యాయి. మొత్తానికి రూ2లక్షల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు రమేష్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.

కమిటీ ఎన్నిక

నందికొట్కూరు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ అనుబంధ సంఘం ఏఐసీసీటీయూ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఐ(ఎం.ఎల్) లిబరేషన్ కార్యాలయంలో జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు, ఐసా జిల్లా కార్యదర్శి నాగార్జున ఆధ్వర్యంలో ఈ నూతన కమిటీని ఎన్నుకున్నారు. తాలుకా అధ్యక్షులు శివకుమార్, కార్యదర్శిగా కృష్ణను, సహాయ కార్యదర్శిగా మహబూబ్‌బాషా, ఉపాధ్యక్షుడిగా షేక్ ఖలీల్, ట్రెజరర్‌గా ఎల్ల నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెంకటేశ్వర్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ కార్మికులు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన సూచించారు. జూలై 9న అన్ని వామపక్ష కార్మిక సంఘాలు దేశ్వాప్త సమ్మెకు పిలుపునిచ్చాయని కార్మికులు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచిం చారు. భాస్కర్‌గౌడ్, రామకృష్ణ, రాజారత్నం, ఖలీల్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సుంకులా పరమేశ్వరి ఆలయ వార్షిక వేడుకలు

ఆత్మకూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కరివేన గ్రామంలో వెలసిన సుంకులా పరమేశ్వరి ఆలయ 12వ వార్షిక వేడుకలను శుక్రవారం ఆలయ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు నిర్వహించే ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉదయం సుంకులా పరమేశ్వరి అమ్మవారికి 9 కళశాలతో అభిషేకాది క్రతువులు నిర్వహించి ప్రత్యేక అలంకరణ గావించి, గణపతి పూజ, కలశ స్థాపన, పుణ్యాహవచనం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం మహిళలు అమ్మవారికి వడి బియ్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. రెండో రోజైన శనివారం గ్రామంలోని మహిళల ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలను సమర్పించేందుకు గ్రామంలో బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో వేదపండితుల ఆధ్వర్యంలో దంపతుల ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం గణపతి హోమం, చండీ హోమం, రుద్రహోమాలను నిర్వహించనున్నారు. మధ్యాహ్నం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

మహానందీశ్వరుని సన్నిధిలో డ్వామా పీడీ

మహానంది, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మహానంది క్షేత్రంలో డ్వామా పీడీ సూర్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మహానంది ఆలయ ముఖ మంటపం వద్ద ఏఈవో మల్లికార్జున వీరికి స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు అభిషేకార్చన పూజలను జరిపారు. ఆలయ ప్రాంగణంలోని అలంకార మంటపంలో వేదపండితులు పీడీని ఆశీర్వదిం చారు. టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నాగమల్లయ్య శాలువాతో సన్మానించి, మెమెంటో అందజేశారు. వీరివెంట మండల ఉపాధిహామి సిబ్బంది ఉన్నారు

'హామీలను నెరవేరుస్తున్న ప్రభుత్వం'

గోస్పాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాలను తప్పకుండా అమలు చేస్తోందని టీడీపీ మండల అధ్యక్షుడు కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం గోస్పాడులో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చినవెంటనే పింఛన్లు పెంచారని, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నారని అన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరుతో గత వైసీపీ ప్రభుత్వం ఇచ్చినదానికంటే అధికంగా కుటుంబంలో ఎంతమంది అర్హులు ఉంటే అంతమందికి తల్లికివందనాన్ని తల్లుల ఖాతాల్లో జమచేస్తోందని అన్నారు. ఇప్పటికే అర్హుల జాబితా సచివాలయాల్లో అందుబాటులోఉందని కొంతమందికి అకౌంట్లలో డబ్బులు కూడా జమఅయ్యాయని చెప్పారు. మండలంలో రూ.3.50 కోట్లతో సీసీరోడ్లు, డ్రైయినేజీలు, కాంపౌండ్‌వాల్స్ నిర్మించి గ్రామాల రూపురేఖలను మారుస్తోందని తెలిపారు. అధికారం చేపట్టిన సంవత్సరంలోనే ఇన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఆయన చెప్పారు. ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఎంతో నమ్మకంతో ఉన్నారని అన్నారు. నంద్యాల నియోజకవర్గంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అభివృద్ధి పనులను శరవేగంగా చేస్తున్నారన్నారు. మాయమాటలు చెప్పే వైసీపీ నాయకుల మాటలు నమ్మకూడదని అన్నారు.

అదనపు గదులకు మోక్షమెన్నడో?

● నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోయిన నిర్మాణాలు



పడమర ప్రాతకోటలో నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణాలు

పగిడ్యాల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు వసతులు కల్పించేందుకు వైసీపీ ప్రభుత్వం మనబడి నాడు-నేడు కింద పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుటుంన్నట్లు ప్రకటనలు చేసినప్పటికీ ఫలితం మాత్రం కనబడటం లేదు. మనబడి నాడు-నేడు కింద మంజూరైన పనులకు గతంలో నిధులు మంజూరు కాకపోవడంతో మధ్యలోనే పనులు నిలిచిపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకు నిదర్శనం మండలంలోని పడమర ప్రాతకోట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణాలు ఏడాదికి పైగా నిలిచిపోవడమే. గ్రామంలో ఏర్పాటు చేసిన జడ్పీ పాఠశాలలో పడమర, తూర్పు ప్రాతకోట, ఎం. ఘనపురం, లక్ష్మాపురం గ్రామాలకు చెందిన 1 నుంచి 10వ తరగతి వరకు సుమారు 370మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు పాఠశాల హెచ్ఎం సువర్ణ తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం అవసరమైన తరగతి గదులు లేకపోవడంతో గత ప్రభుత్వంలో రెండేళ్ల క్రితం మనబడి నాడు -నేడు కింద రూ. 1.30 లక్షలతో ఐదు తరగతి గదులు నిర్మించేందుకు నిధులు మంజూరయ్యాయి. దీంతో పాఠశాలలో అదనపు తరగతి గదుల పనులను ప్రారంభించారు. సుమారు కప్పు లెవల్ వరకు పనులు చేపట్టినప్పటికీ నిధులు విడుదల కాకపోవడంతో పనులు ఏడాదిన్నర కాలంగా మధ్యలోనే నిలిచిపోయాయి. దీంతో విద్యార్థులు పాత తరగతి గదులల్లోనే విద్యను కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మధ్యలో నిలిచిపోయిన తరగతి గదుల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి అయ్యేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై పాఠశాల హెచ్ఎం సువర్ణను వివరణ అడుగగా ఏడాదిన్నర క్రితం నిధులు మంజూరు కావడంతో అదనపు గదుల నిర్మాణం చేపట్టారని తెలిపారు. సుమారు 75శాతం నిర్మాణం పనులు పూర్తయ్యాయని, అయితే నిధులు విడుదల కాకపోవడంతో పనులు నిలిచిపోయాయని చెప్పారు. సంబంధిత అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లామని, నిధులు విడుదల చేసి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.

విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ



అల్లూరులో కిట్ పంపిణీ చేస్తున్న మాండ్ర సురేంద్రనాథరెడ్డి

నందికొట్కూరు రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాక్రిష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయాలని నందికొట్కూరు ఎంఈవో 2 శ్రీనివాసులు, మాండ్ర సురేంద్రనాథరెడ్డి ప్రధానోపాధ్యాయులకు సూచించారు. శుక్రవారం నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో గల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈవో- 2 శ్రీనివాసులు గ్రామ సర్పంచ్ చిన్న నాగలక్ష్మయ్య, టీడీపీ సీనియర్ నాయకులు మాండ్ర సురేంద్ర నాథరెడ్డి ప్రధానోపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు విద్యార్థి కిట్లను, పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫామ్, బెల్టులు, బ్యాగులను అందజేశారు. విద్యార్థులకు షూస్ ఇంకా రావలసి వుందని అవి వచ్చిన వెంటనే పంపిణీ చేస్తామని ప్రధానోపాధ్యయులు యిమ్మానియేల్, ప్రసాద్ తెలిపారు. ఎంఈవో సుభాన్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ జరుగుతోందని అందువల్ల కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని అన్నారు. బదిలీల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే మండలంలోని అన్ని పాఠశాలలో విద్యా బోధనను ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ మౌళాలి, లింగారెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నందికొట్కూరు: రాష్ట్రంలోని భావితరాల భవిష్యత్తు కోసం టీడీపీ అడుగులు వేస్తోందని టీడీపీ నందికొట్కూరు పట్టన క్లస్టర్ ఇన్‌చార్జి ముర్తుజావలి అన్నారు. శుక్రవారం పట్టణంలోని వడ్డెపేట, బైరెడ్డి శేషశయనారెడ్డి నగర్‌లోని ఎంపీయూపీ పాఠశాలలో విద్యామిత్ర స్కూల్ కిట్లను విద్యార్థులకు టీడీపీ నాయకులు ముర్తుజావలి పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పిల్లలకు ఎన్నడూ లేని విధంగా మధ్యాహ్న భోజన పథకం కింద సన్న బియ్యం పంపిణీ చేసినందుకు సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తల్లికి వందనం పథకం అమలు ద్వారా పిల్లలు, వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తులో నారా లోకేశ్ సారథ్యంలో ప్రతి విద్యార్థి మరియు పాఠశాల వ్యవస్థ ఎన్నడూ లేని విధగా రూపుదిద్దుకుంటుందన్నారు. భావితరాల భవిష్యత్తు గురించి ఆలోచించే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ముర్తుజావలి అన్నారు. ఈ కార్యక్రమంలో 78వ బూత్ ఇన్‌చార్జి షేక్షావలి, స్కూల్ యాజమాన్యం, టీడీపీ నాయకులు సమీ, మాబాషా, ఆరీఫ్, షఫీ ఉల్లా తదితరులు పాల్గొన్నారు.

పగిడ్యాల: మండలంలోని పడమర ప్రాతకోట జెడ్పిపాఠశాలలో మండల కన్వీనరు పలుచాని మహేశ్వరరెడ్డి, నెహ్రూనగర్ జెడ్పి పాఠశాలలో టీడీపీ నాయకుడు లోకానందరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా మిత్ర కిట్లను శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్‌లు, యూనిఫాం అందజేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకుఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందజేయాలని, వారిని ఉన్నతమైన స్థానాలలో నిలుపేందుకు కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన నాయకులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

గడివేముల: మండలంలోని బిలకలగూడురు గ్రామంలో శుక్రవారం టీడీపీ యువనాయకుడు విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యమిత్ర కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలని అన్నారు. టీడీపీ ప్రభుత్వం విద్యార్థులకు తోడ్పాటు అదించేందుకు అనేక పథకాలను అమలు చేస్తోందని అన్నారు. సన్నబియ్యంతోనే మధ్యాహ్నాం పౌష్టికాహారం అందించడం జరుగుతోందని అన్నారు. ఈ కార్యక్రమంలో బషీద్, అజామ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ముబిన తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వరస్వామి రథోత్సవం



రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న బీసీ ఇందిరమ్మ

సంజామల,జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని నొస్సం గ్రామంలో కొలువైన బుగ్గ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న ఆమెకు పండితులు, టీడీపీ నాయకులు గాధంశెట్టి రమణయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ తదితరులు ఘనస్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. కోలాటం, చెక్కభజన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. టీడీపీ నాయకులు చీరెడ్డి మధుసూదన్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, పార్థసారధి రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

పయ్యావులను కలిసిన మాజీ ఎమ్మెల్యే



ఆర్థిక మంత్రితో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ

డోన్ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): విజయవాడలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని అభివృద్ధి అంశాలపై మంత్రితో చర్చించారు. అవసరమైన నిధులు మంజూరు చేయాలని మంత్రిని కోరారు. కోట్ల సుజాతమ్మ అభ్యర్థనలపై మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందించారు.

కొల్లు రవీంద్రను కలిసిన కోట్ల సుజాతమ్మ

డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్లసుజాతమ్మ విజయవాడలో గనులు శాఖ మంత్రి కొల్లు రవీంద్రను మర్యాదపూర్వకంగా కలిశారు. డోన్ నియోజకవర్గంలో మైనింగ్ అనుమతులు, భూగర్భవనరుల వినియోగం తదితర అంశాలపై మంత్రితో చర్చించారు. ఆమె వెంట డోన్, బేతంచెర్ల నాయకులు ఉన్నారు.

నందవరం ఈవో బాధ్యతల స్వీకరణ



ఈవోను ఆశీర్వదిస్తున్న అర్చకులు

బనగాన పల్లె, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రముఖ శక్తిక్షేత్రమైన నందవరం చౌడేశ్వరీమాత ఆలయ ఈవోగా శ్రీనివాసరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఈవోగా పనిచేస్తున్న కామేశ్వరిని అమరావతి దేవాదాయశాఖ పరిపాలన విభాగానికి బదిలీ చేయగా ఆమె స్థానంలో మహానంది ఈవోగా పని చేస్తున్న శ్రీనివాసరెడ్డిని నందవరానికి బదిలీ చేశారు. అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ పూజారులు నూతన ఈవోకు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఆలయ సిబ్బంది, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సేవలందించాలన్నారు. కార్యక్రమంలో బదిలీ అయిన కామేశ్వరమ్మ, ఆలయ సిబ్బంది, పూజారులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉపాధి పనులు

దొర్నిపాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి పనులు కల్పించాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ సాంబశివరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రామచంద్రాపురం సచివాలయంలో ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ సోషల్ ఆడిట్‌లో ఫీల్డ్ అసిస్టెంట్ మురళీపై ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామన్నారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రవిప్రసాద్‌రెడ్డి, జయభారత్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ మురళీ, ప్లాంటేషన్ సూపర్‌వైజర్ రషీద్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ బబ్బూరి వెంకటస్వామి, దయానందరావు, గ్రామ ప్రజలు ఉన్నారు.

భారీ వర్షానికి కొట్టుకుపోయిన ఉల్లి నార

ప్యాపిలి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్నపూదిళ్ల గ్రామంలో గురువారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి ఉల్లి నారలు దెబ్బతిన్నాయి. గ్రామంలో రైతులు ఉల్లి నారలు సాగు చేస్తున్నారు. ఒక్కో రైతు ఎకరాకు రూ.50వేల దాకా ఖర్చు చేశారు. అయితే భారీ వర్షానికి ఉల్లి నారలు కొట్టుకుపోయాయి. దీంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

బడీడు పిల్లలను బడిలో చేర్పించండి

దొర్నిపాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లోని మూడు సంవత్సరాలు దాటిన చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ అన్నారు. శుక్రవారం సూపర్‌వైజర్ ప్రభాకరమ్మ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు వెంకటసుబ్బ మ్మ, మంజుల, లక్ష్మీదేవి, రమాదేవి, దానమ్మ, తులశమ్మ, మల్లేశ్వరి ఉన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

దొర్నిపాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని డబ్ల్యూ.గోవిందిన్నె గ్రామంలో వెలసిన మూలపెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను శుక్రవారం మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతల సహకారంతో ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కర్నాటి కృష్ణారెడ్డి, మద్దిలేటిస్వామి, అంజి, బాబు, ఆలయ కమిటీ సభ్యులు శ్రీను, శంకరయ్య, చిన్నన్న, పెద్దన్న తదితరులు ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బేతంచెర్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిమెంటు నగర్‌లో మలేరియా వ్యతిరేక మాసం సందర్భంగా వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రాజేశ్వరి, ఏఎన్ఎం ఫరీదాబాను, హెల్త్ అసిస్టెంట్ రామాంజనేయులు, ఆశాలు మాధవి, పాల్గొన్నారు.

నేడు సచివాలయాల్లో డెమో యోగా

కోవెలకుంట్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అన్ని సచివాలయాల్లో శనివారం ఉదయం 7 నుంచి 8గంటల వరకు డెమో యోగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో వరప్రసాదరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కోవెలకుంట్లలోని స్కంధ సచివాలయంలో మండల స్థాయి అధికారులు పాల్గొని డెమో యోగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

రేపు వేంకటేశ్వరస్వామి కల్యాణం

చాగలమర్రి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మూడు రాళ్లపల్లెలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణం ఆదివారం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. కదిరిపురం తండాకు చెందిన ఉభయదారులతో కల్యాణం, వేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, పల్లకి ఉత్సవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

అసంపూర్తిగా భవనాలు

- నిలిచిన సచివాలయ, ఆర్ఎస్‌కే భవనాల నిర్మాణాలు
- నిరుపయోగంగా విలేజ్ హెల్త్ క్లినిక్
- బిల్లులందక మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్లు

చాగలమర్రి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో చేపట్టిన సచివాలయం, రైతు సేవా కేంద్రం భవన పనులు నేటికీ అసంపూర్తిగానే ఉన్నాయి. సచివాలయ భవనానికి రూ.43.50 లక్షలు, ఆర్‌బీకేకు రూ.17.50 లక్షలు, విలేజ్ హెల్త్‌క్లినిక్‌కు రూ.21.28 లక్షలు నిధులతో భవన పనులు చేపట్టారు. అయితే విలేజ్ హెల్త్‌క్లినిక్ భవన పనులు పూర్తి చేశారు. సచివాలయం, రైతు సేవా కేంద్రం భవన పనులు నిధుల లేమితో నిలిచిపోయాయి. దీంతో సచివాలయ ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. మల్లెవేములలో విలేజ్ హెల్త్‌క్లినిక్ భవనం పనులు పూర్తి చేసి వైద్యశాఖకు అప్పగించినా గత రెండేళ్ల నుంచి కొత్త భవనంలో విధులు నిర్వహించడం లేదు. దాంతో గుర్తు తెలియని వ్యక్తులు మరుగుదొడ్ల వాకిళ్లు, పింగానిలను పగలగొట్టారు. ప్రారంభానికి నోచుకోకముందే శిథిలావస్థకు చేరింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం తప్పా ఆశించిన ప్రయోజనం చేకూరలేదు. సచివాలయం, రైతు సేవా కేంద్ర భవనాలు అసంపూర్తిగా ఉండటంతో పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నామని ఆయా శాఖల ఉద్యోగులు వాపోతున్నారు. సచివాలయం, రైతు సేవ కేంద్ర భవన పనులు పూర్తి చేసి సమస్యను పరిష్కరించాలని ఉద్యోగులు, ప్రజలు కోరుతున్నారు.



అసంపూర్తిగా ఉన్న సచివాలయం, రైతు సేవా కేంద్ర భవనాలు



మల్లెవేములలో నిరుపయోగంగా విలేజి హెల్త్ క్లినిక్



శిథిలావస్థలో మరుగుదొడ్లు

ప్రతిపాదనలు పంపించాం

మల్లెవేముల గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సచివాలయం, రైతు సేవా కేంద్ర భవనాలకు నిధుల కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు చేశాం. విలేజ్ హెల్త్ క్లినిక్ భవన పనులు పూర్తి చేసి వైద్యశాఖకు అప్పగించాం. భవనాన్ని వైద్యశాఖ వినియోగించుకోడం లేదు. నిధులు మంజూరైన వెంటనే అసంపూర్తిగా ఉన్న భవనాలను పూర్తి చేస్తాం.

● కొండారెడ్డి, పీఆర్ఏఈ, చాగలమర్రి



పునాదులకే పరిమితమైన రైతు భరోసా కేంద్రం భవనం

పునాదులకే పరిమితం

కొలిమిగుండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు, గ్రామ సచివాలయాలు తదితర భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా మిగిలాయి. మండలంలోని బెలుం గ్రామంలో సచివాలయ భవన నిర్మాణ పనులు నాలుగేళ్లుగా సాగుతూనే ఉన్నాయి. అంకిరెడ్డిపల్లె, తోళ్లమడుగు, తిమ్మనాయినిపేట, గొర్విమానుపల్లె గ్రామాల్లో సచివాలయ భవనాలు పూర్తికాలేదు. ఇటు సచివాలయ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు రైతు భరోసా భవన నిర్మాణం పునాదులకే పరిమితమయ్యింది. కొన్ని గ్రామాల్లోని కార్యాలయాల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించలేదన్న విమర్శలు ఉన్నాయి. బిల్లులందకపోవడంతో కాంట్రాక్టర్లు మధ్యలోనే నిలిపేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నిలిచిపోయిన భవన నిర్మాణాలను ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు.



బెలుంలో అసంపూర్తిగా నిలిచిపోయిన సచివాలయ భవనం

వ్యవసాయాధికారిగా శ్రీనివాసరెడ్డి

డోన్ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయాధికారిగా శ్రీనివాసరెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న అబ్దుల్ షఫీ గుంటూరుకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కదిరి నుంచి శ్రీనివాసరెడ్డి బదిలీపై డోన్‌కు వచ్చారు. జాతీయ ఉత్తమ అరటి రైతు పరదేశీ మహేష్ శ్రీనివాసరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

పశుసంవర్ధకశాఖ ఏడీగా కొండారెడ్డి

సంజామల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): సంజామల పశు సంవర్ధకశాఖ ఏడీగా కొండారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆళ్లగడ్డ ఏడీగా పని చేస్తున్న కొండారెడ్డిని సంజామల పశు వైద్యశాలకు బదిలీ చేశారు. ఇక్కడ పని చేస్తున్న ఏడీ మోహన్ బాబు పులివెందులకు బదిలీ అయ్యారు.

సమయపాలన తప్పనిసరి

రుద్రవరం, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : సచివాలయ ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో భాగ్యలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పెద్దకంబలూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్వేలు సక్రమంగా పూర్తి చేయాలని సూచించారు. ఇంటర్నేషనల్ యోగా రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి షాహినూర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

● కమిషనర్‌కు వినతి పత్రం అందజేత



కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న కార్మికులు, ఏఐటీయూసీ నాయకులు

డోన్ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మున్సిపాలిటీలో పని చేస్తున్న ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు అన్వర్‌బాషా, అబ్బాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ సెక్షన్ కార్మికుల జీతాలు పెంచాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు హరి, గౌస్, అజయ్, చంద్ర, సంజీవుడు, భాస్కర్ పాల్గొన్నారు.

పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీని పునరుద్ధరించాలి

● పాత బస్టాండ్‌లో కార్మికుల రాస్తారోకో



నిరసన తెలుపుతున్న కార్మికులు, టీడీపీ నాయకులు

బేతంచెర్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిమెంటునగర్ గ్రామంలో ఉన్న పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీ పునఃప్రారంభించాలని కార్మికులు డిమాండ్ చేశారు. శుక్రవారం 12వ రోజు సిమెంటునగర్ పాత బస్టాండు వద్ద గ్రామ నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, బుగ్గన బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కార్మికుల జీవితాలు నడిరోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను విధుల్లోకి తీసుకోకుండా అన్యాయం చేసే సహించేది లేదని, అవసరమైన ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. యాజమాన్యం స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కార్మికులు మోజెస్, రామసుబ్బయ్య, రామంజనేయులు, డీసీహెచ్ ఆంజనేయులు, చంద్రశేఖర్, హనీఫ్, అత్తార్‌బషా, వి.మద్దయ్య, డి.శ్రీనివాసరావు, జయకృష్ణ, రంగన్న, నాయకులు భీమేష్ రెడ్డి, బతుకన్న, ఆనందం, రాముడు, సుభాన్, మస్తాన్‌వలి, వాసు, ఉరుకుందు, బజయ్య, బుగ్గానిపల్లె ఎల్లనాయుడు, ఇసాక్ జాకీరుల్లాభేగ్, శ్యాంసుందర్, రహింతుల్లా ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): పట్టణంతో పాటు మండలంలోని నాలుగు సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నాగేంద్ర, రూరల్ ఏఈ నాగేశ్వరరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తబస్టాండు ఎదురుగా, మహాలక్ష్మి హాస్పిటల్, శ్రీకృష్ణ కాలనీ, పండరీనగర్, కురుకుంద కాలనీ, పాతపేట, కొండపేట ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. అలాగే శ్రీనివాసనగర్, ఆటోనగర్, ఇందిరానగర్, కంబలపాడు రోడ్డు, నెహ్రూనగర్, సుందర్‌సింగ్ కాలనీ, పోలీస్ స్టేషన్, షాదీఖానా, పాత బస్టాండు, రైల్వేస్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు. మండలలోని యూ.కొత్తపల్లి, మల్యాల, దేవరబండ, గుండాల విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వారు తెలిపారు.

ఆళ్లగడ్డ పట్టణంలో..

ఆళ్లగడ్డ: పట్టణ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖా అధికారులు శుక్రవారం తెలిపారు. ఆళ్లగడ్డ సబ్‌స్టేషన్ పరిధిలో పలు మరమ్మతుల కారణంగా కరెంటు సరఫరా నిలిపి వేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఏడాది పాలన కానుక 'తల్లికి వందనం'

● రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి

డోన్ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ఏడాది పాలనకు కానుకగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిందని రాష్ట్ర సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో అన్నారు. పథకం అమలుతో పిల్లల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.

మోటారు సైకిల్‌ను ఢీకొన్న కారు

- ఇద్దరికి తీవ్ర గాయాలు



క్షతగాత్రుడిని పరామర్శిస్తున్న రాజారెడ్డి

బనగాన పల్లె, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): బనగానపల్లె సమీపంలోని లింగంబోడు గ్రామం సమీపంలో శుక్రవారం మోటారు సైకిల్‌ను కారు ఢీకొన్నది. దాంతో పట్టణంలోని తెలుగు పేటకు చెందిన ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. మోటారుసైకిల్‌పై నాగరాజు, వెంకట్రాముడులు వెళ్తుండగా కారు ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. వీరిని బనగానపల్లె ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు. విషయం తెలిసిన వెంటనే మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి బనగానపల్లె ప్రభుత్వవైద్యశాలకు చేరుకొని బాధితులను పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడారు. అనంతరం బీసీ రాజారెడ్డి సూచన మేరకు కర్నూలు గౌరీ గోపాల్ వైద్యశాలకు తీవ్రంగా గాయపడ్డవారిని తరలించారు. బాధిత కుటుంబాలను బీసీ రాజారెడ్డి ఓదార్చారు.

గంగమ్మ జాతర ప్రారంభం

ఉయ్యాలవాడ, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఇంజేడు, రూపనగుడి గ్రామాల్లో గంగమ్మ జాతర ప్రారంభమైంది. శుక్రవారం అమ్మవారికి శుద్ధి బుద్ధియాగం, సమీవృక్ష యాగం చేశారు. శనివారం పుట్ట బంగారం తెచ్చుట, యాగం, బొల్లేవుల కొట్లాట ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. రాత్రికి పెద్దిరాజుకథ ఉంటుందన్నారు. ఈ రెండు గ్రామాల్లో బంధువులతో సందడి నెలకొంది. దేవాలయాలను ప్రత్యేక విద్యుద్దీపాలంకరణతో అలంకరించారు. ఆదివారం బోనాలు సమర్పణ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఆళ్లగడ్డ ఎంపీడీవోగా నూర్జహాన్

ఆళ్లగడ్డ జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఎస్ నూర్‌జహాన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా పీలేరు నుంచి బదిలీపై ఆళ్లగడ్డకు వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ఎంపీడీవో మహబూబ్ ఖాన్ స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. గతంలో నూర్‌జహాన్ ఆళ్లగడ్డ ఎంపీడీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించారు.

మద్దిలేటి స్వామికి తిరుచ్చి సేవ

బేతంచెర్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన మద్దిలేటి స్వామి క్షేత్రంలో స్వామివారికి తిరుచ్చి సేవా శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా ఉప కమిషనర్, ఈవో రామాంజనేయులు సమక్షంలో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేక పల్లకిలో ఏర్పాటు చేసి మేళతాళాల మధ్య ఆలయ మాడవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో వేద పండితులు, అర్చకులు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సంక్షేమం

చాగలమర్రి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీతోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని జిల్లా బీసీసెల్ నంద్యాల స్పోక్‌పర్సన్ సల్లా నాగరాజు తెలిపారు. శుక్రవారం చాగలమర్రి టీడీపీ కార్యాలయంలో ఏడాది పాలన పూరైన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు గుత్తి నరసింహులు, టైలర్‌బాష, రమేష్, ఓబులేసు, పీరయ్య, బషీర్, సుబ్బారావు, వెంకటయ్య పాల్గొన్నారు.

17న మండల సర్వసభ్య సమావేశం

బనగాన పల్లె, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 17న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమణ శుక్రవారం తెలిపారు. ఎంపీపీ మానసవీణ అధ్యక్షతన జరిగే సమావేశా నికి రోడ్లు భవనాల శాఖామంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలతో మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచు, ఇతర శాఖ అధికారులు తప్పక హాజరు కావలని కోరారు. విద్య, వైద్యం, వ్యవసాయం తదితర శాఖలపై చర్చలు జరుగుతాయన్నారు.

ఘనంగా అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం

డోన్ రూరల్, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొచ్చెర్వు గ్రామంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ కొచ్చెర్వు వెంకటేశ్వర్లు ఉపాధి కూలీలకు రక్తదానంపై అవగాహన కల్పించారు. రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని కోరారు.

చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

చాగలమర్రి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలో అంగన్‌వాడీ పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 20 వార్డుల పరిధిలోగల అంగన్‌వాడీ కేంద్రాల్లో అర్చకుడు ఆనంద్‌శర్మ ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరస్వతిపూజ నిర్వహించి కొత్త పలకలపై అక్షరాలు దిద్దించి అక్షరాభ్యాసం చేయించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలంటూ ర్యాలీ చేశారు.

విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ

చాగలమర్రి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలో మంజూరైన విద్యామిత్ర కిట్లను టీడీపీ రాష్ట్ర మైనార్టీసెల్ ఉపాధ్యక్షుడు అన్సర్‌బాషా, చైర్మన్ ఉసేన్‌సా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నాయకులు కొలిమి ఉసేన్‌వలి, మౌలాలి, అనిఫ్, జల్సాగౌస్, అజీమ్, గఫార్, షరిఫ్, అబ్దుల్లా, కింగ్‌హుసేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

శిరివెళ్ల, జూన్ 13(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఎంఈవో-2 నాగార్జునరెడ్డి అన్నారు. శిరివెళ్లలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయన పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా మహన్యాస రుద్రాభిషేకం

చాగలమర్రి, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): చాగలమర్రి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వేద పండితుల ఆధ్వర్యంలో మహన్యాస రుద్రాభిషేకం, క్షీరాభిషేకం, గణపతిహోమం నిర్వహించారు. మహిళలు సామూహికంగా వడిబియ్యం కార్యక్రమాన్ని చేశారు. అమ్మవారి పల్లకి ఉత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

వ్యక్తిపై కేసు నమోదు

దొర్నిపాడు, జూన్ 13 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దొర్నిపాడు గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన అజయ్‌కుమార్‌పై కేసు నమోదైనట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. గ్రామంలో ఓ మహిళను గత కొన్ని రోజులుగా అజయ్‌కుమార్ వేధింపులకు గురి చేస్తుండటంతో శుక్రవారం బాధిత మహిళ ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

తల్లుల ఖాతాల్లో తల్లికి వందనం

● ఒకే కుటుంబంలో ముగ్గురికి జమ కావడంతో ఆనందం



మీర్జాపురంలో బిడ్డలతో తల్లిదండ్రులు

కొలిమిగుండ్ల, జూన్ 13 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం పాఠశాలలు తెరిచిన రోజే తల్లికి వందనం అమలు చేయ డంపై సర్వత్రా హర్షం వ్యక్తమ వుతోంది. మీర్జాపురం గ్రామంలో మొట్టె కంబగిరిస్వామి శివమ్మ దంపతుల ఇద్దరు కుమా ర్తెలు, ఒక కుమారుడికి కలిపి రూ.39వేలు ఖాతాలో పడినట్లు తెలిపారు.ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొలిమిగుండ్లకు చెందిన లక్ష్మీనారాయణమ్మ ముగ్గురు పిల్లలకు రూ. 39వేలు లబ్ధి చేకూరినట్లు తెలిపారు. మండలంలో ముగ్గురు పిల్లలు ఉన్న 10మంది కుటుంబాలకు లబ్ధి కలిగినట్లు అధికారులు వెల్లడించారు.

ఆళ్లగడ్డ మండలంలో..

ఆళ్లగడ్డ : మండలం లోని యదవాడకు గ్రా మానికి చెందిన మీసాల పాములేటి, భార్య ల క్ష్మీదేవి దంపతుల నలు గురి పిల్లలలో ముగ్గురికి తల్లికి వందనం పథ కం నిధులు జమ అయ్యాయి. 'సమారుడి పేరు కుడా పరిశీలనలో ఉందని విద్యాశాఖ అధికారులు తెలియజేసినట్లు పాములేటి తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.



పథకం వర్తించిన విద్యార్థినులతో తల్లిదండ్రులు